303419

సాధనా దాసన్
మెరిసే దంతములకు మరియు ఆరోగ్యవంతమైన చిగుళ్ళకు
సాధన పౌషధాలయ, కలకత్తా-5

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARARAO నంపుటం 56, సంచిక 284

విజయవాడ, సోమవారం 19-1-1970 THE ANDHRA PATRIKA వెలవయం *** 6 పుటలు : 12 పైసలు

పండిత డి.గోపాలాచార్యులవారి
అరుణా స్త్రీల ఆరోగ్యానికి
బాలప్రాశ పిల్లల టానిక్కు
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్
100, జి.ఎన్.రోడ్, మదరాసు.17

పంజాబ్‌లో కేంద్ర రిజర్వు పోలీస్, సరిహద్దు భద్రతా దళాల సంచలనం

ముఖ్యమంత్రి అభ్యంతరం

రష్యా - చైనా సరిహద్దు వివాదం

పెకింగ్ చర్చలలో ప్రతిష్టంభన

మాస్కో, జనవరి 18: రష్యా, చైనా సరిహద్దులోని ఉస్సూరి నది దెల్టాలో వివాదగ్రస్తంగా వున్న వందలాది దీవుల విషయంలో సర్దుబాట్లు చేస్తూ రష్యా చేసిన ప్రతిపాదన లను పరిశీలించడానికి చైనా సమ్మతించగా తక్షణమే పెకింగ్‌లో చర్చలు దాదాపు క్రితంలోచి ప్రారంభమవని మాస్కోలోని పి. టి. ఐ. విలేకరి ఉన్నికృష్ణన్ గ్రాసున్నాడు.

ఈ దీవుల వివాదంవల్లనే గత యేడాదిలో రెండు దేశాలమధ్య సరిహద్దు సంఘర్షణలు జరిగి ఉభయ పక్షాలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

పెకింగ్ చర్చలలో సోవియట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ కర్పెంటోవ్ పాల్గొంటున్నారు. ఒక వేళ ఈ చర్చలు విఫలమైనా క్రింది అధికారుల స్థాయిలోనైనా సరే చర్చలు కొనసాగేటట్లు చూడాలని రష్యా సంకల్పించింది.

ఇది యిలా వుండగా చైనా దురాక్రమణకు తమ భూభాగం లోపల కుండా వుండడానికి క్షిపణులను సైనికంగా అభివృద్ధి చేయడానికి రష్యా నిశ్చయించింది.

రాష్ట్రప్రభుత్వానుమతి లేకుండా వ్యవహరిస్తున్నందుకు విమర్శ

చండీగఢ్, జనవరి 18

పంజాబ్‌లో కేంద్ర రిజర్వుపోలీసు, సరిహద్దు భద్రతా దళాల సంచలనానికి ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ నేడు అభ్యంతరం తెలుపుతూ, రాష్ట్రప్రభుత్వం అధికారం లేకుండా ఈదళాలు పనిచేయ వీలులేదని అన్నారు.

ముఖ్యమంత్రి ఇక్కడొక ప్రకటనచేస్తూ కేంద్ర రిజర్వు పోలీసు, సరిహద్దు భద్రతా దళాల పాత్ర విషయమై పత్రికలలో వచ్చిన కొన్ని వార్తలు దురభిప్రాయం కలిగించినవని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని, కేంద్ర రిజర్వు పోలీసు, సరిహద్దు భద్రతా దళాల ప్రస్తుత సంచలనం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు వల్ల ఏర్పడినవని, పోలీస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వంతప్ప బయట సంస్థ నిర్వహించ వీలులేదని ఆయన అన్నారు.

బయట నుంచి వచ్చిన పోలీస్ బలగాలు అధికారులకు, రాష్ట్రప్రభుత్వం అనుమతి లేకుండా వారు ఏమీ చేయరాదని స్పష్టంగా ఉత్తర్వు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు.

అవసరం ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం సహాయాన్ని కోరుతుందని, అంతే వరకు అనవసరంగా కేంద్ర దళాల సంచలనం వల్ల భయోత్పాతం కలిగించి, ఉద్రిక్తతను అధికం చేయగలదని శ్రీ గుర్నాంసింగ్ అన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి జాగ్రత్తగా గమనించడం జరుగుతున్నదని, శాంతి పరిరక్షణకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు గైకొంటున్నదని ఆయన తెలిపారు. అవసర పరిస్థితి ఏర్పడితే కేంద్రం సహాయం కోరడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకోచించదని ఆయన చెప్పారు.

విశాఖలో నౌకా కెడెట్ దళం

అడ్మిరల్ - చటర్జీచే ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 18: భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ ఎ. కె. చటర్జీ నేటి ఉదయం ఇక్కడ జి.ఎస్.టి. బ్యారక్స్ వద్ద జరిగిన శోభాయాత్రపై రథంలో నౌకా కెడెట్ దళం విశాఖను ప్రదక్షిణ చేశారు. ఈ దళంలో మొత్తం 98 మంది శిక్షణలో ఉండగా అందులో ఉత్తీర్ణులయిన వారు 80 మంది ఉన్నారు.

అడ్మిరల్ చటర్జీకి తూర్పుకొస్తా ఫ్లాగ్ ఆఫీసర్ రియర్ అడ్మిరల్ కె. ఆర్. నాయర్ స్వాగతం చెప్పారు. అడ్మిరల్ చటర్జీ కెడెట్ల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ ఎం. పి. జి. పింటో ఉత్తీర్ణత పత్రాన్ని అందజేశారు. తర్వాత దళ పతాకాన్ని ఆవిష్కరించారు.

అడ్మిరల్ చటర్జీ మాట్లాడుతూ కెడెట్లలో సత్యం, రిలిక్షిడే ఉత్సాహాలు పెల్లుగడానికి ఢిల్లీ వెళుతున్నందుకు తాను సంతోషంగా ఉన్నానన్నారు. ఇలాంటి దళంతో తనకు చిరకాల సంబంధం ఉన్నదని, ఎప్పుడో కుమారై బాలికల కెడెట్ దళాన్ని ప్రారంభించడం తనకు వ్యక్తిగతంగా గర్వకారణమని అన్నారు.

బుణాల సేకరణపై హూరిటోరియం

ముఖ్యమంత్రికి వావిలాల విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 18: శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డిని నిన్న కలుసుకొని సర్కారు బిల్లులలో ముఖ్యంగా గుంటూరు జిల్లాలో తుఫానులు మూలంగా పంట నష్టమైనందువల్ల రైతులకు ఇచ్చిన బుణాల సేకరణపై హూరిటోరియం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

కలెక్టరుగా గుంటూరునుంచి బదిలీకను కోరామని అనవసరమైన చర్యలు తీసుకోగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

సీతారాములక్ష్మణుల విగ్రహాలు

హైదాపేట కాలనీలో త్రివ్వకాలలో లభ్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18: ఇవాళ మధ్యాహ్నం అనగా ఆదివారం పుష్యమి శుక్ల ఏకాదశి 12 గంటల వేళ సైదాపేట కాలనీలో ఒక స్కూల్ కోర్టు త్రవ్వినప్పుడు శ్రీ సీతారాములక్ష్మణుల విగ్రహాలు బయట పడినవి. ఇవి ఏకశిలలో మలచబడినవి. భద్రాద్రిలో వెలసి వున్న శ్రీ సీతారామ లక్ష్మణ మూర్తులవలెనే వున్నవి. శ్రీరాముడు ఉద్దండుడుగా వున్నాడు. వారి ఎడమ తొడపై సీతమ్మవారు కూర్చుని వున్నారు. కొంచెం ఎడంగా లక్ష్మణస్వామి ధనుర్బాణపాణియై వెలసివున్నాడు.

శ్రీరాముని కుడి చేతిలో ఒక చేతిలో శంఖం, రెండవ చేతిలో శరము వున్నాయి. ఎడమచేతి వేపున ఒకచేతిలో సీతతో సహ ధనస్సు పట్టుకుని వున్నాడు. రెండవ చేతిలో చక్రం వున్నది. లక్ష్మణ విగ్రహానికి రాముడు విగ్రహానికి సమానపూర్ణ కలశం వుంది. ఈ విగ్రహాలు సీతమ్మతో సహా రెండు అడుగుల ఎత్తు, దాదాపు మూడు అడుగుల పొడవు వున్నవి.

ఈవార్త పొక్కడంతోనే చుట్టుప్రక్కల జనం వచ్చి సీతారాములకు పుష్పాలు సమర్పించి పూజలు చేస్తున్నారు. తీర్థప్రజలుగా జనం వచ్చి చూచి కానుకలు ఇచ్చివెడుతున్నారు. వెంటనే అక్కడ నాలుగుస్తంభాల పాత కొబ్బరి బట్టలతో ఒక వందిరి నిర్మించారు. విచారించగా పూర్వం ఇక్కడ మంచి అలయం వుండేది అని, తరువాత అది శిథిలావస్థలో పడింది అని చెబుతున్నారు. ఈస్థలంలోనే దేవాలయ నిర్మాణానికి పూనుకోవాలని ఇక్కడ ప్రజలు ప్రయత్నం చేస్తున్నారు.

స్థలం త్రవ్విన లంబాడీ అతను తాను పలుసార్లు దెబ్బతినేటట్లు పలుసార్లు ఏదో తగిలిందని ఇంటలో ఒక చుక్కమామిడి వెలుగు కనిపించిందని చెప్పారు. తాను కళ్లు తుడుచుకొని మళ్లీ చూడగా అక్కడ ఏదో దేవతా విగ్రహాలు వుంటాయని తాను త్రవ్వగా అని పూలుకున్నానని అన్నాడు. ఫరవా లేదు త్రవ్వమని చెప్పగా జాగ్రత్తగా పనిచేశాను. అంతలో విగ్రహాలు బయట్పడ్డాయి అని చెప్పాడు.

ఈ విగ్రహాలను శ్రీ అనుపుల శ్రీనివాస శాస్త్రి, శ్రీ పి. లింగయ్యశాస్త్రి, శ్రీ నిమ్మగడ్డ జగన్నాథశర్మ, శ్రీ సీతాపతిరావు (హైదరాబాద్ స్టేట్ బ్యాంక్) రిటైర్డ్ జడ్జి శ్రీ జగన్నాథాచార్యులు ప్రభృతులు సందర్శించారు.

—:o:—

మద్రాసు, జనవరి 18: కేంద్ర ఆరోగ్య, కుటుంబనియంత్రణశాఖ సహాయమంత్రి డాక్టర్ ఎన్. చంద్రశేఖర్ నేటి మధ్యాహ్నం బెంగుళూరునుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు.

ఈ నెల 16 వ తేదీన న్యూఢిల్లీలో విద్యావేత్తల, విద్యార్థినాయకుల కమిటీ ప్రథమ సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవం జరిపారు.

భారత్ విధానాలతో సోవియెట్ రష్యా జోక్యానికి ప్రతిఘటన

అనకాపల్లి సభలో సంజీవరెడ్డి ప్రకటన: ఇందిరాగాంధి నియంతగా వ్యవహరిస్తున్నటు విమర్శ

(స్వకీయ విలేఖరి) అనకాపల్లి, జనవరి 18:

సమాజవాద వ్యవహారాలలో రష్యా జోక్యాన్ని కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు శ్రీ నీలం సంజీవరెడ్డి గర్హించారు. మన విధానాలలో రష్యా జోక్యాన్ని, భారతదేశంపై పెత్తనం చెలాయించడానికి అది చేస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించడం జరగగలదని ఆయన ప్రకటించారు.

కమ్యూనిస్టుల కంచుకోట అయిన అనకాపల్లి పట్టణంలో నిన్న సాయంకాలం జరిగిన ఒక బహిరంగసభలో శ్రీ సంజీవరెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ వీరేడి కంటి వెంకటసుబ్బయ్య సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవరెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ భవిష్యత్తులో కమ్యూనిస్టులు ఇంకెప్పుడూ బలాన్ని పుంజుకోలేని స్థితి వస్తుందని ఆశించలేనని అన్నారు. మనదారి కమ్యూనిస్టులు ఎన్నికయ్యే అవకాశాలు కూడా లేవని ఆయన చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి విధానాలను ఆయన విమర్శించారు. ఈ విధానాలు దాదాపు రష్యా నియంత్రిత విధానాలపై ఆధారపడినట్టివని ఆయన అన్నారు. భారత దేశం ఈ నాడు రష్యా సంరక్షణ క్రిందకు వస్తున్నట్టుగా కన్పిస్తున్నదని ఆయన చెప్పారు.

తెలివిలేని పనులకు ప్రధానమంత్రి ఇప్పుడు గొప్పలు పోతున్నారని, దేశ వ్యవహారాలలో కమ్యూనిస్టుల జోక్యం నానాటికి పెరిగినట్లు విదితమవుతోందని ఆయన అన్నారు. తమ పార్టీకి ఇప్పుడు అధికారంలో లేదని, ప్రజలను ఆకర్షించడానికి తమ దగ్గర ఏమీ లేదని ఆయన అన్నారు. అయితే కాంగ్రెస్ సంస్థకు గల విశేషాధికారాలను, కొనసాగించడానికి అహ్మదాబాద్ కాంగ్రెస్ సహా సభకు హాజరయినవారి సంఖ్య కొలబద్దగా వున్నట్లయితే కాంగ్రెస్ సంస్థ అత్యంత శక్తివంతమయినదని, ఇందిరా నియంత్రిత విధానాలను అవలంబించడం ప్రతిఘటించగలదని విశదమవుతోంది.

ప్రస్తుత ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించి, కాంగ్రెస్ గత వైభవాన్ని పునరుద్ధరించడం ఎంత అవసరమో ప్రజలకు ఎరుకపరచడం కోసమే తాను ప్రజల దగ్గరకు వచ్చానన్నారు.

శ్రీ వెదేరంటి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఎందేత నెహ్రూ ప్రజాస్వామ్యవాదులో రజాలని, రజల్లో ప్రజాస్వామ్యవాది అని అభివర్ణించారు. రాజకీయ భారత రాష్ట్రపతిగా చేయాలని నెహ్రూ అనుకున్నారని, అయితే మెజారిటీ అభిప్రాయం తద్విరుద్ధంగా వుండడంతో, రాజేంద్రప్రసాద్‌ను రాష్ట్రపతిగా చేయాలని మెజారిటీ సభ్యులు కోరడంతోను, మెజారిటీ అభిప్రాయానికి ఆయన తల ఒగ్గారని వివరించారు. ప్రధానమంత్రే సర్వాధినేత, మెజారిటీ సభ్యుల అభిప్రాయంతో పని లేదు అని ఇందిర అనుకొంటున్నదని, ఇది పాడిన్న విధానమని శ్రీ సుబ్బయ్య అన్నారు. శ్రీమతి ఇందిరా గాంధి తాను నియంతగా తయారవుతూ, దేశాన్ని పోలీసు రాజ్యం వేపు నడిపిస్తోందని ఆయన విమర్శించారు.

శ్రీ సంజీవరెడ్డి, ఆయన అనుయాయులు విశాఖజిల్లా పర్యటన గత రాత్రితో ముగిసింది. పార్లమెంటు సభ్యుడు శ్రీ మిక్కిలి నూకల నారాయణ, శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు ప్రభృతులు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.

నైజీరియా పునరైక్యత ఆఫ్రికాకు హర్షం

ఉథాంట్ సూచన

అబిడ్‌జాన్, జనవరి 18: నైజీరియాలో అంతర్యుద్ధం ఫలితంగా ఇబ్బందులకు గురిఅయిన ప్రజలకు అంతర్జాతీయ సహాయం విషయమై తాను నేడు లాగోస్‌లో నైజీరియా ప్రభుత్వంతో చర్చల జరుపుతగలనని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న ఇక్కడ చెప్పారు.

అబిడ్‌జాన్ సిటీ హాలులో జరిగిన పెద్ద సభలో ఉథాంట్ ప్రసంగిస్తూ నైజీరియా సమస్యపై పాశ్చాత్యుల అభిప్రాయాలకు, ఆఫ్రికా దేశాల నాయకుల అభిప్రాయాలకు మధ్య ఎంతో వ్యత్యాసం కలదని అంతర్యుద్ధం ముగిసిన తర్వాత బయాఫ్రాలోని ఇబో తెగల పరిస్థితి పట్ల పాశ్చాత్యులు ఆందోళన ప్రకటిస్తున్నారని, కాని ఆఫ్రికాదేశాల నాయకులకు ఎలాంటి భయాందోళనలు లేవనిఅయిన అన్నారు.

నైజీరియాప్రభుత్వ చర్యలపట్ల ఆఫ్రికా నాయకులు హర్షం తెలిపారని ఇబో తెగతో సహా నైజీరియాలో వివిధ తెగలకు ఇచ్చిన హామీలను నైజీరియా ప్రభుత్వం పాటించగలదన్న విశ్వాసాన్ని ఆఫ్రికన్ నాయకులు ప్రకటించారని ఆయన చెప్పారు.

ఒజుకు తప్పించుకుని పోయినతీరు

లాగోస్, జనవరి 18: 36 సంవత్సరాల వయస్సు గల బయాఫ్రా నాయకుడు జనరల్ ఒజుకు క్రైస్తవ మతాధికారి వేషంలో ఉరి విమానాశ్రయంలో విమానం ఎక్కి పరారైనాడని నైజీరియా రేడియో నిన్న వెల్లడించింది.

ఒజుకు గాయపడినట్లుగా తలరిమంతా కట్లు కట్టి స్ట్రెచర్‌పై విమానంలోకి తీసుకుపోగా ఆ విమానం మొదట గబన్‌కు ఆ తర్వాత ఐవరికోస్ట్‌కు చేరగా ఫ్రాన్సుకు చేరిందని ఈ రేడియో తెలిపింది.

అనుమతి లేకుండా బయాఫ్రాలో ప్రవేశించడానికి ప్రయత్నించిన నలుగురు బ్రిటిష్ పౌరులతోబాటు నైజీరియా ప్రభుత్వం దేశంనుంచి బహిష్కరించింది.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు స్వల్ప ప్రమాదం

హైదరాబాదు, జనవరి 18: హైదరాబాద్ పోలీసు కమిషనర్ శ్రీ కళ్యాణరావు నిన్న మధ్యాహ్నం తన నివాస గృహంలో పడిపోవడంతో తలకు స్వల్పంగా దెబ్బతగిలింది. ఆయనను పరీక్ష కోసం ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు. ఆయన ఆరోగ్య పరిస్థితి చక్కగా వున్నదని అధికార ప్రతినిధి నిన్న సాయంకాలం తెలిపారు. శస్త్ర చికిత్స అవసరం లేదని, న్యూరో సర్జన్, డాక్టర్ దయానందరావు ఆయనకు చికిత్స చేశారని తెలిపారు.

పాక్‌కు ఆయుధాల సరఫరా పునఃప్రారంభం వార్త అసత్యం

అమెరికా రాయబారి కీటింగ్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18: పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాను పునరుద్ధరించాలని అమెరికా ఆలోచిస్తున్నట్లు పత్రికలలోవచ్చిన వార్తలు "పూర్తిగా పూహాగానాలే" నని అమెరికా రాయబారి శ్రీ కెనెత్ బి. కీటింగ్ నేడిక్కడ ప్రకటించారు.

పత్రికా విలేకరులకు అడిగిన ప్రశ్నలకు శ్రీ కీటింగ్ జవాబిస్తూ భారత్ పాకిస్తాన్‌లకు ఆయుధాల సరఫరాకు సంబంధించి అమెరికా ప్రభుత్వ విధానం పరిశీలనలో ఉన్నదన్నారు.

ఈ పరిశీలన ఎప్పుడు పూర్తి అవుతుందో తనకు తెలియదని, విధానంలో మార్పు వచ్చినట్లు కూడా తనకు తెలియదని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయి పునరుద్ధరణ వార్తలు పూహాగానాలని అమెరికా రాయబారి శ్రీ కెనెత్ బి. కీటింగ్ చెప్పారు.

బొంబాయికి బయలుదేరుతుండు ఆయన నేటి ఉదయం పత్రికా విలేకరులగోష్ఠిలో ప్రసంగించారు. పాకిస్తాన్‌కుగాని, భారతకుగాని ఆయుధాల సప్లయి పునరుద్ధరణ విషయం అమెరికా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన అన్నారు. ఇతర విధానాలతోపాటు ఆయుధాల సప్లయికి సంబంధించిన ప్రస్తుత అమెరికా విధానం కూడా పరిశీలనలో కలదని చెప్పారు. ఈ సమీక్ష ఎప్పుడు పూర్తియయేదీ తమకు తెలియదన్నారు. ప్రస్తుత విధానంలో తమకు తెలిసినంతవరకు మార్పులేదన్నారు.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో భద్రత పరిరక్షణ తమ ప్రభుత్వం, పరిపాలనా యంత్రాంగం లక్ష్యమన్నారు. దేశంలో భద్రతకు సంబంధించి దానిని పరిరక్షణకు అమెరికా ఎనడు సాయపడడనికి పూనుకోదన్నారు.

దేశం లోపల్కు నిర్మితమైన పరిస్థితులను ఎవరయినా దురాక్రమణ చేస్తే, అధిగమిస్తే అదివేరు విషయమని అలాంటి దురదృష్టకర సంఘటన సంభవిస్తే చేలాసహాయపడుతుందని అన్నారు. ఇలాంటి సందర్భంలో సహాయం విషయం త్రోసి పుచ్చలేమన్నారు. ఆసియాలోగాని, మరే ఇతర దేశంలోగాని, అంతరంగిక భద్రత విషయం అమెరికా ప్రమేయం పెట్టుకోదన్నారు. గతంలో కూడా అదే విధానం ఉంది. మున్ముందు కూడా అదే విధానం సాగుతుంది. అని అన్నారు.

అమెరికా సహాయం కమ్యూనిస్టు దేశాలకు కూడా విస్తరింపచేయబడిందని శ్రీ కీటింగ్ చెప్పారు. యుగోస్లావియాకు ఉదాహరణగా పేర్కొన్నారు. భారత ప్రభుత్వంపై ఎక్కువ కమ్యూనిస్టు పలుకుబడి కుంటుపడి ఉంటుందని తాను భావించడం లేదన్నారు.

భారతదేశంలో స్థిరమైన ప్రభుత్వం ఉండేట్లు చూడాలన్నది. అమెరికా లక్ష్యమని ఆయన అన్నారు. ఎలాంటి ప్రభుత్వం ఉండాలన్నది తాను చెప్పకూడదని అన్నారు.

భారత్ విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేయడానికి అమెరికా సహాయం చేయలేదన్నారు. సహాయం అలాంటి ప్రయోజనం ఏదయినా ఉంటే అది విఫలమైనట్టే. మానవత ప్రాతిపదికగా భారత్‌కు సహాయం చేయడం జరిగింది. ఎక్కువగా తిండిగింజల రూపంలో సహాయం చేశామన్నారు. రు.6770 కోట్ల మేరకు సహాయం చేసినట్టుగా పేర్కొన్నారు.

ఎక్కువ సంపన్నమైన దేశాలు, కడు బీదదేశాలు ఉండడం శ్రేయస్కరం కాదని శ్రీ కీటింగ్ చెప్పారు.

బ్యాంకుల జాతీయం దేశానికి సంబంధించిన ఆంతరంగిక వ్యవహారమన్నారు. ప్రయివేటు రంగం, ప్రభుత్వ రంగంలో బ్యాంకులు కల దేశాలతో అమెరికా వ్యాపారం చేస్తున్నదన్నారు. ఈ సందర్భంలో ఫ్రాంసును ఉదహరించారు.

పెకింగ్ ఏకాకిగా ఉంటే దానికి కారణం వారి చర్యలేనన్నారు. భారత్‌తో టూరిజం పెరుగుతున్నదన్నారు. అభ్యర్థనభావిలో అమెరికాసుంచి భారత్‌కు యాత్రికుల సంఖ్య రెట్టింపు కాగలదన్న విశ్వాసాన్ని వ్యక్తపరచారు.

(7 వ కాలంలో తెరువాయి)

వయస్సు 53. భార్య, కుమారుడు ఇద్దరు కుమార్తెలు వున్నారు. శ్రీశర్మ ప్రతికిసంతాప సూచకంగా విజయవాడ లాడ్జర్ థియేటర్, లక్ష్మీ టాకీస్‌లలో సినిమా ప్రదర్శనలు నిలిపివేశారు.

శ్రీశర్మగారు తమ సోదరుడు శ్రీ సత్యనారాయణమూర్తిగారితో కలసి విజయవాడనుంచి వెడుతుండగా, బీజవాడలో సినిమాలో తీసుకు ప్రమాదం సంభవించింది.

లారీ—చిన్నకారుకి కొట్టుకొన్నదాన ఈ ప్రమాదం సంభవించినట్టు తెలుస్తున్నది.

శ్రీ సత్యనారాయణమూర్తి, డ్రయివరు అక్కడికక్కడే మరణించారు. శ్రీ శర్మగారిని వీలైనంత ఆసుపత్రికి తీసుకువెడుతూ వుండగా మరణించారని తెలుస్తున్నది.

కొత్త కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శిక్షణ

వివిధ ప్రాంతాలలో శిబిరాల నిర్వహణకు కార్యవర్గ సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 18:

కొత్త కాంగ్రెస్‌పార్టీ తన అభ్యుదయ భావాలను విడనాడకుండా పార్టీ విస్తరణకు సౌలభ్యం కలిగించేందుకు వీలుగా సుశిక్షితులైన కార్యకర్తలను తయారు చేయాలని కొత్తకాంగ్రెస్ కార్యవర్గం నేడు నిశ్చయించింది.

నేడిక్కడ ప్రథమ సమావేశం జరిపిన కొత్త కాంగ్రెస్ కార్యవర్గం, సంస్థ చిలక దరిమిలా ఏర్పడిన సంస్థకు సంబంధించిన సమస్యలపై ఎక్కువ సేపు చర్చించింది.

ఎ. ఐ. సి. సి. రాష్ట్ర, జిల్లా స్థాయిలలో శిక్షణ శిబిరాలకు కార్యక్రమం రూపొందించడానికి చిన్న బృందాన్ని ఏర్పాటు చేయడానికి కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్ రామ్‌కు అధికారం ఇచ్చారు.

మొదటి శిబిరం ఢిల్లీలో ఏప్రిల్‌లో జరుగుతుంది. వివిధ రాష్ట్రాలకు చెందిన 100 మంది కార్యకర్తలు దీనికి హాజరవుతారు. అప్పటికి ఈ బృందం నివేదిక అభ్యసనవుతుంది.

ఢిల్లీ శిబిరంలో శిక్షణ పొందినవారు రాష్ట్ర జిల్లా, ఇతర స్థాయిలలో కార్యకర్తలకు శిక్షణ ఇస్తారు.

కార్యకర్తలను చేర్చుకొవేందుకు పార్టీ యువజన సంస్థ, సేవాదళాలను ప్రతిపదికగా తీసుకుంటారు.

కొత్త కాంగ్రెస్ ప్రదేశ్ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శుల శాసనసభ పక్షాల నాయకుల సమావేశం ఫిబ్రవరిలో జరుగుతుంది.

ఫిబ్రవరి సమావేశం చేదిని పార్టీ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్ నిర్మలంప్రదేశాలలో పరిస్థితిని సమీక్ష చేసి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించడానికి ఫిబ్రవరి సమావేశం ఉద్దేశించబడింది.

పార్టీ నాయకులు పార్టీ కార్యక్రమాన్ని వివరించి, భవిష్యత్తుకు సంబంధించిన కార్యకలాపాలను వివరించడానికి గాను ప్రదేశ్ జిల్లా స్థాయిలలో రాజకీయ సభలు జరపాలని కూడా నిర్ణయించారు. దానివల్ల పార్టీకి అవసరమైన ప్రజాబలాన్ని సమీకరించవచ్చునని ఆశిస్తున్నారు.

స్వల్ప మొత్తాల కూపనుల విక్రయం ద్వారా పార్టీకి అవసరమైన నిధులను సేకరించడం ద్వారా, ప్రజలలో పార్టీ బలాన్ని పెంచుకోవాలని కూడా తీర్మానించారు. ఈ కూపనులు 5, 10, 50, 100 రూ. లలో వుంటాయి. వీని విక్రయం ద్వారా జూన్ 30 వాటికి కోటి రూపాయల నిధి సేకరించ దలచారు. ఈ మొత్తంలో ఎంత భాగం సంస్థలో

(మిగతా 3 వ పేజీలో)

బీహార్‌కు కొత్త కాంగ్రెస్ మంత్రివర్గానికి ప్రయత్నం

కేంద్ర నాయకులు అనుమతించినట్లు అసెంబ్లీ పార్టీ నాయకుడు రాయ్ ప్రకటన

పాట్నా, జనవరి 18:

బీహార్‌లో మంత్రివర్గం ఏర్పాటుకు తమ కృషిని కొనసాగించడానికి కొత్తకాంగ్రెస్ కేంద్రనాయకులు అనుమతి ఇచ్చారని రాష్ట్ర శాసనసభ కొత్త కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ దరోగాప్రసాద్ రాయ్ నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ రాయ్ నేటి ఉదయం ఢిల్లీకి బయలుదేరి వెళ్లే ముందు పి. టి. ఐ. విలేకరితో యీ విషయం తెలిపారు.

బీహార్‌లో మంత్రివర్గం ఏర్పాటును గురించి కేంద్ర నాయకులతో సమగ్ర చర్చలు జరుపడానికే తాము ఢిల్లీ వెడుతున్నట్లు శ్రీ రాయ్ చెప్పారు. గత వారం రోజులలోనే తాము మితవాద కమ్యూనిస్టు, లోక్‌తాంత్రిక్ కాంగ్రెస్, పి. ఎస్. పి. జార్ఖండ్, బి. కె. డి. హల్‌జార్ఖండ్, శోషిత్‌దల్, , అతివాద కమ్యూనిస్టు పార్టీలతోను, మాజీ ముఖ్యమంత్రి శ్రీ మహామాయాప్రసాద్ సిన్హాతోను బి. కె. డి. నుంచి వైదొలగిన శ్రీ ఠాకూర్ గిరిజనందన్‌సింగ్‌తోను తాము చర్చలు జరిపామని ఆయన తెలిపారు.

ఈ పార్టీల నాయకులు ఇచ్చిన హామీలను బట్టి, రాష్ట్రంలో మంచి మెజారిటీ సభ్యులు మద్దతుతో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమనే తాము విశ్వసిస్తున్నట్లు శ్రీ రాయ్ వెల్లడించారు. బీహార్‌లోని పరిస్థితిని కేంద్ర నాయకులకు పూర్తిగా వివరించగలనని, రెండు రోజులలో తిరిగి వచ్చి, వారం రోజులలో గవర్నర్‌కు మంత్రుల జాబితాను అందజేయగలనని భావిస్తున్నానని అన్నారు.

తమకు ఇప్పటికే మెజారిటీ ఉన్నదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ హరిహర్ ప్రసాదు సింగ్ చేసిన ప్రకటనను ప్రస్తావించి, యీ నెల పెద్ద జోక్ యిదే అన్నారు.

తటస్థంగా ఉండగలమని ప్రకటించిన సభాపతి శ్రీ రాయ్ నారాయణ్‌మండల్‌ను, మాజీ మంత్రి శ్రీ త్రిభువన్‌శరణ్‌సింగ్‌ను నిలవలేదు. శాసనసభలో కాంగ్రెస్‌కు 112 మంది సభ్యులు ఉన్నారని, మొత్తం శాసనసభ్యుల సంఖ్య 318 అని అన్నారు. కాంగ్రెస్‌వారిలో 72 మంది యింతకు ముందే తమకు మద్దతు యిస్తున్నట్లు లిఖిత పూర్వకంగా తెలిపారని, తమ వైపు వున్నట్లు శ్రీ హరిహర్‌సింగ్ భావిస్తున్న నిగిరిన నలభై మందిలోనూ చాలామంది కొత్త కాంగ్రెస్‌లో చేరగలరన్నారు. వారిలో చాలా మంది తమకుమద్దతు యిస్తామని ప్రకటించేటట్లు శ్రీ రాయ్ తెలిపారు.

తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమని ఎస్. ఎస్. పి. చేస్తున్న వాదనను గురించి ప్రశ్నించగా ఆ పార్టీకి అవకాశాలు లేవని శ్రీ రాయ్ అన్నారు. తమ నాయకత్వాన్నిసిండికేట్‌వర్గం నమర్థిస్తుందని ఆ పార్టీ భావిస్తోంది గాని విన్న శ్రీ హరిహర్‌ప్రసాదు సింగ్ గవర్నరుకు క్లిపిక్ నన్నప్పుడు తమ పూర్వం వాదనను ఉపసంహరించుకొని, వారం రోజులలో తమ మద్దతుదార్లు జాబితా యివ్వగలరని అంగీకరించారన్నారు. పాటిపూర్‌లో జరిగిన పార్టీ జాతీయ మహాసభ యిచ్చిన ఆదేశం ప్రకారం ద్వితీయ పాత్ర నిర్వహణకు సంసిద్ధం కాని ఎస్. ఎస్. పి. నాయకత్వాన్ని అంగీకరించడానికి ఇతరులెవరు సిద్ధంగా ఉన్నారని అయిన ప్రశ్నించారు.

భీమడోలు దగ్గర కారు ప్రమాదం

నవయుగ ఫిలిమ్స్ మేనేజరు శ్రీ విశ్వనాథశర్మతో సహా ముగ్గురు మృతి

విజయవాడ, జనవరి 18 భీమడోలు ఏలూరు మధ్య ఆదివారం ఉదయం జరిగిన చిన్నకారు ప్రమాదంలో నవయుగ ఫిలిమ్స్ జనరల్ మేనేజరు, శ్రీ ఫిలిమ్స్ భగస్వామి శ్రీ డి. విశ్వనాథశర్మ, ఆయన సోదరుడు విజయవాడ సెంట్రల్ బ్యాంకి ఉద్యోగి శ్రీ సత్యనారాయణమూర్తి, కారు డ్

విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్
టెండరు నోటీసు

"సమానాంతర వంతెనలకు ఉత్తరంగా క్లాస్ 5 యీర్బాటుకు మట్టిగట్టు పోయు పనికి" అనుభవంగల కంట్రాక్టర్లవద్ద నుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు, పి5 ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి 10—2—1970తేది మ॥ 3—00గంటలకు అందుకొనబడి అదేరోజు మ॥ 3—05 గంటలకు టెండరు కమిటీవారిచే, హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు టెండరు పెట్టు ఒకటికి రు. 10 (పది రూపాయలు మాత్రం)వంతున సైన్సాయిల్ అకౌంట్స్ ఆఫీసర్, పి5 అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారి ఆఫీసు పనిచేయు యేడినమునందు పోస్టు ద్వారా వెల్లించి, పొందిన రశీదును పరభర్తుతోపాటు జతపరచి పంపి, పి5 ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారి టెండరు పొందగలరు.

టెండరుదారు గడచిన మూడు యేండ్లలో ఇనుపంటి పనులు రు. 78,900 విలువగల తక్కువ లేకుండా చేసినట్లు, తన అనుభవమును దరఖాస్తుతోపాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపరచని పంపనియెడల టెండరు ఫారములు జారీ చేయబడవు.

డిపాజిటు మొత్తము రు. 78,906.

ఎస్. సుబ్బారావు,
పి5 యింజనీరు.

తెల్ల మచ్చలకు — ఉచితం!
'కృష్ణహరి' తెల్లమచ్చలను అప్పకుండా పోగొట్టును. అనేకులు వ్రాతంపిస్తున్నారు ఉచిత స్యాంపిల్సు నేడే వ్రాయండి 3 రోజులలోనే సుఖం కనుపడగలదు.
Kiran Pharmacy
P. O. Lalbigha (Gaya)

తాడినాడ గ్రామ పంచాయితీ
టెండరు నోటీసు

Roc No 247/69 Dt. 14-1-70

కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా తాడినాడ గ్రామ పంచాయితీ లోని క్రింద నుటపరించిన పనులకు సన్నములు చేయుటకు సీలు వేసిన టెండర్లు తేది. 24—1—70 సా॥3గంటల వరకూలూ క్రింద పంతకపు చేసినవారిచే తీసుకొనబడి అదేరోజు 3—30 గంటలకు పోటరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు పరతులకు అమోదించి టెండరు దరఖాస్తులో వెల్లించవలెను. మిగతా వివరములు లోని ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనులు వివరము	కట్టవలసిన డిపాజిటు
1.	ఒక ఇనుప బీరువా	రు. 30/—
2.	రేకు చెక్కతో తయారు చేసిన పడక	రు 30/—
3.	ఆఫీసు పర్నిచరు	రు 45/—

తాడినాడ,
14—1—70

యస్ వెంకేశ్వరరావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన షెడ్లవద్ద వీటి కెదురుగా తెలిపిన విధంగా 24 నెలల కాలపు డ్యూయల్ హాండ్లింగ్ పనికొరకు సీలువేసిన టెండర్లను 2 ఫిబ్రవరి 1970 తేది సా. 3 గం॥ లకు ఈ క్రింది సంతకపుదారునిచే కోరబడుచున్నవి.

వ. నెం.	షెడ్డుపేరు	ధరావతు	కాంట్రాక్టు సమారు విలువ	కాంట్రాక్టు కాలపరిమితి
1.	బిట్రగుంట	రు. 5000	రు. 1,81,000	1.4.70 నుంచి 31.3.72
2.	తెనాలి	రు. 3000	రు. 58,000	—డిటో—
3.	రాజమండ్రి	రు. 5000	రు. 2,30,600	—డిటో—
4.	నిడదవోలు	రు. 3000	రు. 57,200	—డిటో—
5.	మచిలీపట్నం	రు. 2380	రు. 47,200	—డిటో—
6.	తాడేపల్లి	రు. 3000	రు. 84,000	—డిటో—
7.	గుంటూరు	రు. 3000	రు. 62,000	—డిటో—
8.	మాచెర్ల	రు. 1700	రు. 34,000	—డిటో—
9.	జాన్‌కొండ	రు. 3000	రు. 81,000	—డిటో—

2. ధరావతు డబ్బును డివిజనల్ సేమాస్టర్, విజయవాడవారివద్ద 31—1—1970 తేది సా. 3 గంటలలోగా డిపాజిటు చేయవలెను.
3. నిర్ణీత టెండరు ఫారములను వాటి ఖరీదు క్రింద రు. 5—00 లను డివిజనల్ సేమాస్టర్, దక్షిణ మధ్యరైల్వే, విజయవాడ వారికి చెల్లించి (తిరిగి యివ్వరు) 31—1—1970 వరకు స్వయంగానూ, 20—1—1970 వరకు పోస్టు ద్వారా ఈ క్రింది సంతకపుదారునికి సదరు రసీదును దాఖలు పర్చి పొందవచ్చును.
4. టెండర్లతో పాటు యూనిట్ రేట్ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు, సెల్స్‌టాక్సు సర్టిఫికేటు జతపర్చుకున్న యెడల సదరు టెండర్లను పరిశీలించరు.
5. టెండర్లను ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయములో తేది 2—2—1970వ మ. 3—30 గంటలకు హాజరైన టెండర్లు లేదా వారి ఆనుమతి పొందిన ఏజంట్లు సమక్షమున తెరవబడును. ఏ కారణము తెలియచేయకనే, ఏ టెండరును లేక ప్రతి టెండరును నిరాకరించు హక్కు ఈ క్రింది సంతకపుదారునిచే రిజర్వు చేసుకొనబడినది.

డివిజనల్ ఆఫీసు, మెకానికల్ బ్రాంచి
విజయవాడ, తేది 13—1—70

డివిజనల్ సూపరింటెండెంట్,
ద. మ. రైల్వే, విజయవాడ.

గొడవర్రు గ్రామ పంచాయితీ
టెండరు ప్రకటన

Roc. 1/69 -70 Dt. 15-1-70

కృష్ణా జిల్లా విజయవాడ తాలూకా గొడవర్రు గ్రామపంచాయితీ ఏర్పియాలో ఈ దిగువ తెల్పిన పనులు చేయుటకుగాను 27—1—1970వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు సీలువేసి టెండర్లు లూ దిగువ సంతకము చేసిన వారిచేగాని లేకవారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరింపబడి అదేరోజు సాయంత్రం 3 గంటలకు హాజరైన వారి సమక్షములో తెరువబడును. టెండరుదార్లు నిర్ణయించిన ధరావతులు చెల్లించి టెండర్లు పెట్టవలెను. టెండరు షరతులు, యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలము దు తెలుసుకొనవచ్చును. సదరు పనులను 30—3—70వ తేదీ లోపల నిర్వహించి పూర్తిచేయవలెను.

వ. నెం.	పనుల వివరములు	ఎస్టిమేటు విలువ మొత్తం	ధరావతు మొత్తం	పని చేయుటకు కాలపరిమితి
1	2	3	4	5
		రూ.	రూ.	
1.	పదునాలుగు (14) మెటల్ రోడ్లు రిపేర్సు చేయుట.	12100	620	30.3.70 వరకు
2.	రోడ్లకుసైడులు త్రవ్వుట.	320	15	ఒక వెలమాత్రమే.
3.	హరిజనవాడలోని మూతి నుండి డ్రైనేజి నిర్మాణము చేయుట.	650	35	,,
4.	హరిజనవాడలోని మూతి నుండి డ్రైనేజి నిర్మాణము చేయుట.	1700	85	,,
5.	పుల్లేరువద్ద బ్రిడ్జికి అప్రోచిరోడ్డు చేయుట. (మట్టి, రబ్బిషు)	800	40	,,
6.	గొడవర్రు—వణుకూరు డాంకరోడ్డులోని వంట కాలువపై స్లాబు కలవర్టు నిర్మాణం.	3800	190	30—3—70
7.	సైపుం స్మశానభూమి మెరకచేయుట (కార్టెంగు ఎర్త్)	1450	75	ఒక వెల మాత్రమే
8.	R.S.NO.76మరియుR00లోఒపెన్ కైపు లెట్రిన్‌లనిర్మాణముచేయుట	7200	360	30.3.70 వరకు
9.	ఒవర్‌హెడ్ ట్యాంకురిపేర్పుచేయుట.	1200	60	ఒక వెల మాత్రమే
10.	ఆరుబాబజారులో రచ్చబండనిర్మాణం	1150	60	,,
11.	మూడు ప్రదేశములలో స్థలం మెరక చేయుట మరియు చుట్టూ ఫెన్సింగ్ చేయుట. (కార్టింగ్ ఎర్త్)	2450	125	,,
12.	గొడవర్రు గ్రామపంచాయితీకి డోర్ నెంబరు ప్లేట్లు పర్చి వేసి బిగించుట (పంచాయితీ సూచించిన విధముగా) సైజువారీ రేట్లను దాఖలు చేయవలెను.		50	,,

(సం) కె రామశేషం,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

రాష్ట్ర వార్తలు

రాజమండ్రి నుంచి వెయి టన్నుల కాగితం ఎగుమతి
పత్రికా గోష్ఠిలో సోమానీ వివరణ

రాజమండ్రి, జనవరి 18 : విదేశాలు నుంచి ప్రముఖ పత్రికల ప్రతినిధులు సర్వశ్రీ పద్మ మహాలక్ష్మి, టి.వి., దివాన్ చైనా న్యూస్‌లిట్రేచర్, శ్రీనివాస్ హిందూస్థాన్ టైమ్స్, టోటాల్ జమ్మ భూమి, కుమారి రెడ్డిస్ హిందూస్థాన్ స్టాండర్డ్, కె. మోహన్ టి.టి.ఎ. ప్రభుత్వం, హైదరాబాద్ నుంచి ఇద్దరు శ్రీ హైదర్ సిద్దూనవత్, లక్ష్మణ్ జక్కన్ క్రాంతికి 15 మంది బృందము ఆదివారం ఉదయం పోయిన రాజమండ్రికి విచ్చేసి సందర్శనలో స్థానికంగా ఉన్న పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లువారు వారికి అతిథ్యమిచ్చారు. ఆ సందర్భంగా పత్రికా రచయితలు శ్రీ బి. డి. సోమానీ పత్రికా ప్రతినిధులకు ఈ పరిశ్రమ అభివృద్ధిని గురించిన వివరాలు తెల్పారు.

మిల్లు కార్యదర్శి శ్రీ ఆర్.వి. మహేశ్వరి స్వాగతం చెబుతూ మిల్లు విస్తృత పరచడంలో అనుభవించిన కష్టాలూ, ఈనాటికి తమకు ఉత్పత్తిలో అభివృద్ధి కార్మికసంబంధాలు తృప్తిగా ఉన్నట్లు తెలిపారు.

శ్రీ బి.డి. సోమానీ ప్రసంగిస్తూ రాజమండ్రి చారిత్రాత్మక పట్టణమనీ, ఈ జిల్లా వ్యవసాయరంగంలో అగ్రగామియై దేశానికి ధాన్యాగారంగా విరాజిల్లుతున్నదనీ పరిశ్రమలకూడా ఏమీ అభివృద్ధి లేదన్నారు.

కాగిత పరిశ్రమలో వెదురు గుజ్జులో కాగితం తయారు చేయుటకు ప్రభుత్వం ఏర్పరిచిన మిల్లూ దేశంలోనే మొట్టమొదట ఆరంభించడంలో ఒకటే అయిన ఈ మిల్లు చాలా దుర్దశలు అనుభవించి ఆదిక్షణమాత్రపు రాష్ట్రప్రభుత్వం కొన్ని తర్వాత నిలకడగా పనిచేయడం ప్రారంభించిందనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 4 కోట్లు పెట్టుబడితో అభివృద్ధికి విశేషాలనుంచి యంత్రాలు తెప్పించి ఇంకా అదనంగా అనుకున్న 3 కోట్లు పెట్టుబడి లేక నిర్వహణ తమకు అప్పగించారనీ, 1964 జూలైలో తాము ప్రవేశించి ఇప్పటికీ బ్యాంకులూ, ఇతర ఆర్థిక సహాయ సంస్థల సహకారంతో రూ. 10 కోట్లు అదనంగా పెట్టుబడి పెట్టి ఈనాటికి రోజుకు 150 టన్నుల మేలు రకం కాగితం ఉత్పత్తి చేయు గిలగిలలున్నాయనీ, 1500 మంది కార్మికులూ 500 మంది ఉద్యోగులూ మొత్తము 2000 మంది యుండులో పనిచేయబడుతున్నారనీ, నెల 1కి రూ. 60 లక్షలు వీరికి వేతనాలా—జీతాలూ యివ్వబడుతున్నాయనీ, జాతీయ ఆదాయానికి సుమారు 1 కోటి రూ.లు సమకూరుతున్నదనీ, 40—50 లక్షలు అమ్మకంచేస్తున్నారూపంగా యీ మిల్లువారు సంపాదిస్తున్నారనీ, రాష్ట్రప్రభుత్వం వారి సహకారము అన్ని విధాల ప్రశంసనీయంగా వున్నదనీ, కార్మికులు కూడా చాల సహకరించి పనిచేస్తున్నారనీ, కంపెనీకి పేనేజింగు ఏజంటు లేకుండా నిర్వహించబడుతున్నదనీ, రాష్ట్రప్రభుత్వం తరఫున డైరెక్టర్ల మొత్తములో 3వ వంతు వున్నారనీ, యిప్పటి ధరల ప్రకారం గత ఏడు సంవత్సరాల కాలపు 10 కోట్లుండనీ, యంత్రోత్పత్తి వృద్ధికై పేండుకు ప్రయత్నిస్తున్నామనీ వివరించారు.

పత్రికలకు సమాధానం చెప్పుతూ, బుజాల మీద పడ్డి ప్రతియేటా రు. 80 లక్షలు అవుతున్నదన్నారు. వెదురు టన్ను 1కి రు. 90 లకు మిల్లుకు చేరగలుగుతున్నదనీ, రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా రాయల్టీకి వెదుర్ కూపులు యిస్తే కొట్టించి మిల్లుకు తెచ్చుకుంటున్నామనీ, వెదురు, గోనెసంచులు వగైరా సుడిసరుకు దొరకటానికి యిబ్బందులు లేవనీ తెలిపారు.

టిస్యూ పేపరు తయారుకు యేర్పాటు జరుగుతున్నాయనీ, జనరలు మేనేజరు శ్రీ భర్గవ తెల్పారు. యీ ఏడాది ప్రథమంగా 1000 టన్నుల కాగితం విదేశాల కెగుమతి చేశామనీ సోమానీ చెప్పారు. రిజర్వుబ్యాంకుకు కావలసిన ప్రత్యేక తరగతి గుడ్డపీలికల సంఖ్య ఎక్కువుంటే కాగితంకూడా తయారుచేసి ఇవ్వనున్నారు. మా ప్రాంతంగా కాగితం కూడా తయారు చేశామని శాంపిల్సు యిచ్చారు.

ఈ పత్రికా రచయితల గౌరవార్థము స్థానిక రోటరీక్లబ్బు శ్రీ బి. సి. బోరా అధ్యక్షతను విందు ఏర్పాటు చేశారు.

సమాచారం పత్రికావారికి తేనీటి విందు చేసింది. స్వ. వి

నవజీవీడులో రామకోటి ఉత్సవాలు
బీదలకు అన్నదానం

నవజీవీడు, జనవరి 18 : స్థానిక శ్రీ సీతారామాంజనేయులు శ్రీ సీతారామ నామ సంకీర్తన సప్తాహోత్సవాలు ఏడు రోజులు జరిగాయి ఆ ఏడు రోజులు ఉదయం 4 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిరంతరాయముగా నగర వీధులందును, ప్రధానమైన కీర్తనాలతో, ఉగాదిపేట, ఉయిల్ పేటలందును, పురోహితులు, రామాయణ తత్వ భగవద్గీత పురాణోపన్యాసములు, గీతోపన్యాసములు, సంకీర్తన, నామ సంకీర్తనము హరి కథా దికములు, పుష్పాలంకారములు, జరిగాయి. వికాశరినాడు లక్షతులసి ఏకాదశి, సత్యనారాయణ వ్రతములు, సువాసినీలచే కుంకుమార్చనలు జరిగాయి. 108 కలశములతో క్షీరాభిషేక పూర్వకముగా శ్రీరామ విగ్రహాభిషేకము జరిగింది. శ్రీరామ విగ్రహాభిషేకము పాడు బీదలకు అన్నదానము జరిగింది. శ్రీయుతులు శ్రీ శ్రీ దానంద సరస్వతీ స్వాములు వారు, అతళ్ల సత్యనారాయణ, సత్యాల లక్ష్మీ నారాయణశాస్త్రి, పులుకుట్లగోపాల కృష్ణశాస్త్రి, శ్రీ కలగ అంజనేయశాస్త్రి, జొన్నలగడ్డ శివశంకరశాస్త్రి, కరిడ్డి సుబ్రహ్మణ్యశాస్త్రి, వీరమాచనేని సాంబమూర్తి, వల్లూరిపల్లి జానకి రామయ్య, నందిగామ గురునాథ సుబ్బారావు, బాగిరాజ సుబ్బారావు, కుందా వెంకట నరసింహ బృందము, గుమ్మడి చిట్టెమ్మ బృందము, మేదూరి సుబ్రహ్మణ్యము బృందము బి. వర్కింగ్, చెన్నోజు కోదండరామాచార్యులు అయ్యూరి పూర్ణయ్య బృందము, పండితుల కార్యక్రమములలో పాల్గొన్నారు. శ్రీతిరువళ్లూరి సుబ్రహ్మణ్యము దాదాపరం వాయించారు. ఇతర గ్రామముల భజన బృందములు భజనలు చేశారు.

కాకినాడలో రమణ జయంతి

కాకినాడ, జనవరి 18 : శ్రీ జటా పల్లకుల పురుషోత్తం అధ్యక్షతను దివ్యజ్ఞాన సమాజములో భగవాన్ రమణ జయంతి సభ జరిగింది. సభకు పలువురు విద్యావేత్తలు ప్రముఖులు హాజరయినారు. ప్రారంభంలో శ్రీమతి లక్ష్మీ రామకృష్ణ శివస్తోత్ర పఠనం అనంతరం అధ్యక్షులు శ్రీ రమణ మహర్షి పరివ్రాజకులో సంచారం చేయుకుండానే వారి ఆధ్యాత్మిక తేజాన్ని ప్రసరించి పలువురిలో ప్రసరింప చేసినారని అన్నారు. శ్రీపాలవేదం శ్రీ రాయపూర్తి గవవతిమునియొక్క ఉపనిషత్ సారం గురించి వివరించారు. శ్రీ యస్.సుబ్రహ్మణ్యం రమణ పద్ధతిలో పలువక్తృత్వములు మానవ సమాజ పాలిచిన శాంతి ఆనందాన భావములు గురించి పోదపాలనముగా వివరించారు. శ్రీ సత్యనారాయణ సర్మ శ్రీమాన్ శ్రీ భస్మం అప్పలాచార్యులు శ్రీ రమణ ఉపదేశామృతం గురించి వివరించారు. శ్రీ రాజాబోట్ల వెంకట సోమయాజులు వందన సమర్పణ చేశారు.

పెనుమర్తిలో నూటికి నూరు శాతం పన్నులు వసూలు

పెద్దాపురం, జనవరి 18 : పెనుమర్తి కోట పంచాయితీ పరిధికి చెందిన పెనుమర్తి గ్రామ పంచాయితీ 1969—70 సంవత్సరం తాలూకు అన్ని రకాల పన్నులను, టౌను బరు నెల నాటికి నూటికి నూరు పాళ్లు వసూలు చేసినట్లు బి. డి. వో. శ్రీ దూర్వాసుల సింబబూర్తి తెలియ జేశారు.

పెనుమర్తికోటసమితిలోని 47 గ్రామ పంచాయితీలలో పన్నుమొదలుగా మొత్తం పన్నులను వసూలు చేసినందుకు పెనుమర్తి సర్పంచ్ శ్రీ కోటగిరి వెంకట్రావును బి. డి. వో. అభినందించారు.

ఇంటిపన్ను 8 ఏళ్ల బకాయిలు ఒకేసారి చెల్లించడం కష్టం
తుఫాను కారణంగా వాయిదా వేయాలని కాకినాడ బార్ గిల్డ్ విజ్ఞప్తి

కాకినాడ, జనవరి 18 : 1961 నుంచి పురపాలక సంఘానికి చెల్లించవలసి వున్న ఇంటిపన్ను బకాయిలను ఒకే వాయిదాలో వసూలు చేయడాన్ని వాయిదా వేయాలని కాకినాడ బార్‌గిల్డ్ పురపాలక సంఘానికి, రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది. ప్రజలు ఇటీవల తుఫాను నష్టాలతో ఆర్థికంగా బాగా దెబ్బతినివున్నారని, అందుచేత వారికి ఇంత మొత్తాన్ని చెల్లించడం కష్టసాధ్యమని గిల్డ్ పేర్కొన్నది. ఈ విషయాన్ని గిల్డ్ కార్యదర్శి శ్రీ బి. సి. కమలం తెలియజేశారు. స్వ. వి

ప్రభుత్వం దర్యాప్తుకు
సి.వి.కె. రావు విజ్ఞప్తి

కాకినాడ, జనవరి 18 : కాకినాడ సీపోర్ట్ ఏజంట్ అధ్యర్యాన గత ఆదివారంనాడు సీబర్ మూర్తి పార్కులో శ్రీ బి. వి. శ్రీరామమూర్తి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

కార్మికసంఘం నాయకుడు శ్రీ సి. వి. కె. రావు ప్రసంగిస్తూ, పెట్టుబడిదారులు, భూస్వాములు పార్టీగా మారిపోయిన కాంగ్రెస్ పార్టీని గట్టి దెబ్బ తీసినందుకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని అభినందించారు.

దేశసమస్యలకు సోషలిజం ఒక్కటే పరిష్కారమని, దానిని సాధించడానికి అన్ని ప్రజాస్వామ్య శక్తులు కలిసి ముందడుగు వేయవలసి వస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో వున్నవారి వ్యవహారాలపట్ల విచారం వెలిబుచ్చారు.

తూర్పుగోదావరి జిల్లాలో నిజమైన తుఫాను బాధితులకు ప్రభుత్వ సహాయం అందలేదని, ఈ విషయం గురించి దర్యాప్తు జరిపి, అసలు బాధితులకు సహాయాన్ని అందజేయాలని ఆయన కోరారు.

స్థానిక పురపాలక సంఘం వ్యవహారం గురించి ప్రస్తావిస్తూ, సంఘం దివాళాకోరుగా తయారైందని, నిబంధనలకు తిలోదకం లేదని, పేదలపై నిరంకుశంగా పౌరపన్నులను విధిస్తున్నదని, ఎనిమిది సంవత్సరాల పన్నులను ఇప్పుడు చెల్లించమంటోందని, ఈ విషయాన్ని గురించి ప్రభుత్వం వెంటనే దర్యాప్తు జరిపి తగు చర్య తీసుకోవాలని ఆయన కోరారు. (స్వ.వి)

మార్కాపురంలో కుటుంబ నియంత్రణ
స్త్రీకోసం శిబిరం ఏర్పాటు

మార్కాపురం, జనవరి 18 : జిల్లాలో జరగబోయే రెండవ కుటుంబనియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు.

పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ కొడ్డ బలరామిరెడ్డి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

డాక్టర్ జి. నారాయణారావు ఆహ్వానాలకు స్వాగతం చెప్పారు. అధ్యక్షులు కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను వివరించారు.

కాసు సభ్యులు శ్రీ చప్పిడి వెంకయ్య జిల్లా వైద్యశాఖ అధికారి, శ్రీయుతులు జి. సుబ్రహ్మణ్యం, బంకా రామిరెడ్డి, జిల్లా ఎక్సైజ్ కార్యదర్శి ఎస్. ఉపేంద్రరావు, పగడాల కోటయ్య, ప్రభృతులు ప్రసంగించారు.

మొదటి రోజున 26 మంది చికిత్సకు హాజరయినారు. దాదాపు 500 మంది చికిత్స పొందుతారని భావిస్తున్నారు.

చికిత్స పొందే వారిలో పనిచేసే వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది. స్వ. వి

యుమ్మిడివరం సమితిలో
రైతులకు బుణాలు

అమలాపురం, జనవరి 1: 18970 రాబోయే కాలంలో రైతులకు బి. ఎం. ఎస్. బుణాలు యివ్వడానికి యుమ్మిడివరం పంచాయితీ సమితికి రూ. 620000లు కేటాయించారు. ఈ మొత్తంలో ఆలమూరు లక్షల రూపాయలు 1148 మంది రైతులకు లోనకే మంజూరు చేయడం జరిగింది. మిగతా మొత్తాన్ని 220 మంది రైతులకు మంజూరుచేస్తారు. ఇంకా చాలమంది రైతులు బుణాలు కోరుతున్నారు.

మరి మూడు లక్షల రూపాయలు మంజూరు చేయవలసిందిగా బి. డి. ఓ. ఎస్ వార్జి శ్రీ కె. వి. రెడ్డి కలెక్టరును కోరారు. (స్వ. వి)

అన్నంవల్లిలో హరిజన దినోత్సవం

అమలాపురం, జనవరి18 : యుమ్మిడివరం సమితి అన్నంవల్లి గ్రామంలో హరిజన దినోత్సవం జరిగింది. పారితుద్యోగ కార్యక్రమం పాటించారు. విభులన్నింటినీ పూడ్చారు. ఆటల పోటీలు బహుమతి ప్రదానం జరిగింది.

బహిరంగసభ జరిగింది. ప్రభుత్వంవారి యిస్తున్న పథకాలను పూర్తిగా వినియోగించుకోవలసిందిగా కోరారు.

విజేతలకు బహుమతులను బి. డి. వో. ఇన్‌చార్జి శ్రీ కె. వి. రెడ్డి వంపిణీ చేశారు. స. వి

బందరు తాలూకాలో హరిజనులకు ఇళ్ల స్థలాలు

బందరు, జనవరి18:బందరు తాలూకాలో డిసెంబరులో సందిగాపులో 20 మంది హరిజనులకు యిండ్ల స్థలాలు, చిన్నపురం, వెంకట్రు, బందరు వెస్టు, చెరుకుపల్లి గ్రామాలో 415 ఎకరాల భూమిని హరిజనులకుపంచి పట్టాలు యివ్వబడినట్లు తహశీల్దారుకె. గంగాధర శాస్త్రి చెప్పారు. స్వ. వి

తూర్పు గోదావరి కిసాన్ కాంగ్రెసు

కాకినాడ, జనవరి 18 : తూర్పు గోదావరి జిల్లా కిసాన్ కాంగ్రెసు అడ్—హాక్ కమిటీ సమావేశం, తూర్పు గోదావరి జిల్లా రైతుల సమావేశం 19వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు కాకినాడలోని కళా వెంకట్రావు కాంగ్రెసు భవనంలో జరుగనున్నదని అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ తెలియ జేస్తున్నారు. మంత్రి శ్రీ రాయపాటి గరజాల ప్రారంభోపన్యాసం చేస్తారు. వంచాలుల జ్యూరీ శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహిస్తారు

కోనసీమ పనిహామండలి
పిలెక్టరు తోడ్పాటు

అమలాపురం, జనవరి 18 : ఆంధ్రప్రదేశ్ సంక్షేమ పథకంలో భాగంగా అమలాపురం కోనసీమ పనిహామండలికి తాత్కాలికంగా జిల్లా కలెక్టరు 350 రూపాయలు, ఆర్థికసాయం చేశారు. ఈ మొత్తంలో పథకాల కమిటీ సభ్యులు కుటుంబ నియంత్రణ కొరకు పనిహామండలి సభ్యులు పనిచేయవలసిందిగా అమలాపురం తాలూకా తహశీల్దారుగారు వారికి కలెక్టరు ఉత్తర్వు ఇచ్చినారు. స్వ. వి

రేపల్లె సహకార బ్యాంకు బడ్జెట్

రేపల్లె, జనవరి 18 : ది రేపల్లె కోఆపరేటివ్ బ్యాంకు సహకారసంఘ శ్రీ వేలి వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. ఇందు 1967—68, 1968—69 సంవత్సరముల ఆడిట్ నివేదికను చదివి ఆమోదించుటకు తీర్మానించారు. 1967—68, 1968—69 సంవత్సరముల డైరెక్టర్ల నివేదికను చదివారు. 1967—68 — 1968—69 సంవత్సరములకువచ్చిన నికర లాభమును వివిధ రకములుగా కార్యనిధి, సహకార విద్యానిధి సిబ్బంది బోనసు, పొదుపుదాయక ప్రయోజన నిధికి విభజన శాఖమును నిర్ణయిస్తూ తీర్మానించారు. కైలాల సూర్యులను అంగీకరిస్తూ తీర్మానించారు. 1968—70, 1970—71 సంవత్సరముల బడ్జెటులను ఆమోదిస్తూ తీర్మానించారు. బడ్జెటు అంచనాలను కార్యదర్శి శ్రీ టి. కోటయ్య తయారు చేశారు. (స్వ. వి)

బ్రేడ్ యూనియన్ కార్య నిర్వాహకులకు శిక్షణ

విజయవాడ, జనవరి 18 : కేంద్ర కార్మిక శాఖ వారి జన్—రిజనల్ సెంటర్ వారిచే విజయవాడలోని వివిధ ట్రేడ్ యూనియన్ల కార్య నిర్వాహక వర్గానికి చెందిన యువకుల ప్రత్యేకశిక్షణ 10వ తేదీనుండి గిసింది. ఇదిరెండు రోజులు నిర్వహించారు.

ట్రేడ్ యూనియన్ కార్య వర్గాలకు చెందిన 32 మంది హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ భారతీయ మజ్దూర్ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి. నీలయ్య ప్రారంభోత్సవం గావించారు.

కేంద్ర కార్మిక శాఖ విద్యాధికారి శ్రీ వింటా వెంకటేశ్వర్లు ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్
టెండరు నోటీసు

వివిధ పనులకు కప్ బోర్డులు, గదులకు కిటికీలు, షటర్‌లోజెస్ యేర్పాటు చేయుటకై అనుభవంగల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు పి5 ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి 30—1—1970 తేదీ సా॥ 3గంటలకు అందుకొనబడి, అదేరోజు సా॥ 3—05 గంటలకు టెండరు కమిటీవారిచే హాజరయిన టెండరర్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు టెండరు పెట్టు ఒకటికి రు. 10/- (పది రూపాయలు మాత్రం) వంతున సైన్సాయిల్ అడ్యుయిజర్ & పి5 అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి ఆఫీసు పనిచేయు దినములలో ఏనాడైనదానాలంగా చెల్లించిపొందిన రశీదును పి5 ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి దరఖాస్తులతోపాటు జతపరచి పంపి, పొందవచ్చును.

టెండరుదారు గడచిన మూడు యేండ్లలోగా ఇనుపంటి పనులు రు. 42,000 విలువకు తక్కువ లేకుండా చేసినట్లు తగిన బుజువును దరఖాస్తుతోపాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపరచని పంపనియెడల టెండరు ఫారములు జారీ చేయబడవు.

టెండరు ఫారములు వగైరా పోస్టుద్వారా కావలసినవారు ఒక్కొక్క పెట్టుకు రు 10. (పది రూపాయలు మాత్రం) స్టాంపింగు మరియు పోస్టు ఖర్చులకు కలిపి చెల్లించి పొందవచ్చును.

ఎస్టిమేటు మొత్తం రు. 41,872/-

ఎస్. సుబ్బారావు,
చీఫ్ ఇంజనీర్.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము
ప్రకటన

నెం. 47/ఎస్టిబి. 1/70—తేది 15 జనవరి. 1970

1969—70 విద్యా సంవత్సరమునకు బి. ఎస్. సి. (అగ్రికల్చర్) మరియు బి.ఎస్.సి. ఇంటిగ్రేటెడ్ కోర్సు మొదటి సంవత్సరపు తరగతులలో ప్రవేశము.

రాజేంద్రనగర్‌లో వ్యవసాయ కళాశాలలో బి. ఎస్.సి. (అగ్రికల్చర్) ఇంటిగ్రేటెడ్ కోర్సు మొదటి సంవత్సరపు తరగతులలోనూ, రాజేంద్రనగర్, పశువైద్య కళాశాలలో బి. వి. ఎస్.సి. ఇంటిగ్రేటెడ్ కోర్సు మొదటి సంవత్సరపు తరగతులలోనూ ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతము నుండి పెండింగు అభ్యర్థుల నుండి ప్రవేశములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

పై కోర్సులలో ప్రవేశ నిమిత్తము దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసులను రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, కాంప్ ఆఫీసు "దిల్‌కుష్" సోమాజిగూడ, హైదరాబాద—4 నుండి ఒక్క రూపాయి రూ. 2—00 స్వయంగా లేదా మనిఆర్డరు ద్వారా చెల్లించి పొందవచ్చును. దరఖాస్తులు, ప్రాస్పెక్టసులను పోస్టుద్వారా పొందదలచిన అభ్యర్థులు తమ పుట్టు దేదీనాడూ ఏ కోర్సుకు దరఖాస్తు కావలసినది మనిఆర్డరు కూపన్‌లో స్పష్టంగా వ్రాయవలెను.

బి. ఎస్.సి. (అగ్రికల్చర్), బి. వి. ఎస్.సి. ఇంటిగ్రేటెడ్ కోర్సుల మొదటి సంవత్సరము తరగతులలో ప్రవేశములకు ఉండవలసినటువంటి అర్హతలు:—(ఎ)ఈ క్రింది గణిత శాస్త్రములలో యే రెండింటిలోనైనను పి. యు. సి. లేదా హెచ్. ఎస్.(ఎం.పి) ఎస్. సి. లేదా హెచ్. ఎస్. ఎం. పి. ఎస్. సి. లేక పిలిచి ప్రమాణముగా గుర్తించబడిన పరీక్షలో

సిండికేటు నాయకులపై శ్రీ తిమ్మారెడ్డి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హనుమకొండ, జనవరి 18: రైతుల ప్రజాస్వామ్యం రాజకీయాలలో బట్టబయలైన సందర్భాలు కల్పించుకుంటూ దేశ నాయకత్వాన్ని చేజిక్కించుకోవడం అవసరమని రెవిన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో ఇటు నాయకులు గాని అటు అధికారులు గాని రైతుల క్షేమాన్ని గురించి వ్యవహరించడం లేదని అయన విమర్శించారు. రైతు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం రైతుల పక్షాన నిలవలేదు. వారికి తోడ్పడుతున్నామంటూనే మేమే అధికారులు అన్నట్లుగా వ్యవహరించేస్తున్నారు. రాజకీయ పార్టీలు తోడుపడుతున్నాయి. తల్లోక్త విధానాన్ని అనుసరిస్తున్నాయి. గుడ్డిద్దుతేలో పడిపోతున్నవేగాని రైతులను అర్థం చేసుకోవడం లేదు. అందుకు పల్లెలే కర్షకులకు లేని పరిస్థితి. ఒక్కటిగా నుండుటకు నడవాలి. అప్పటికి గాని రాజకీయమైన మస్తిష్కతలు అని నా అభిప్రాయం అని రెవిన్యూమంత్రి అన్నారు.

దేశంలో ప్రస్తుత పరిస్థితికి రాజకీయ పక్షాలే కారణమని చెబుతూ శాసనసభ్యులు గానవడానికి మంత్రిగా, ముఖ్యమంత్రిగా గానవడానికి వారు అనుసరిస్తున్న పద్ధతులు చాల విచిత్రకరమైనవనుకుంటాను అని, 35 ఏళ్ళ తమ రాజకీయ జీవితంలో అందరి బలులను, లోపాలను గురించి తెలుసుకున్నానని చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రిని మధ్యంతరాన్ని చేయడానికి ప్రధాని ఆంధ్రప్రదేశ్‌లో వ్యవహరిస్తున్నారని ఆరోపణ చేసే నాయకుడే (శ్రీ మొరార్జీ దేశాయ్) ప్రధానమంత్రి మంత్రివర్గాన్ని పడగొట్టడానికి ముఖ్యమంత్రి పదవిని కూడా అప్పగిస్తున్నారని ప్రకటన చేయడం చూస్తూ ఉంటే రాజకీయాలు ఏ విధంగా నడుస్తున్నాయో తెలుస్తుందని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. మన యూనివర్సిటీలకు సేట్లు పెట్టడాన్ని పేపర్లు వేసుకునేవారు కూడ్యవిస్తున్నారని వారు ప్రజా శ్రేయోభిలాషులుకారని అయన అన్నారు. ఈ విధంగా రాజకీయాలు ఉన్నప్పుడు అడుగునపడి ఉన్న గ్రామీణ ప్రజలకు ముఖ్యంగా రైతాంగాన్ని గమనించేవారు ఎవరని అయన అడిగారు.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పెద్దిరెడ్డి కంటి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ, కాంగ్రెసులో చిలిక, దేశానికీ, పార్టీకి కూడా శ్రేయస్కరం కాగలదనే ఆశాభావం వెలిబుచ్చారు. చీలిక హఠాత్ సంఘటన కాదన్నారు. పార్టీ చీలిక, దేశంలో యావన్మంది దృష్టినీ ఆకట్టుకొందనీ, రేపు చీలిక వలన దేశంలో ప్రజాస్వామ్యానికి మేలు కాగలదని తాము భావిస్తున్నామనీ అన్నారు.

పార్టీలో చీలిక ఎలాగూ వచ్చేదే, శ్రీ సంజీవరెడ్డి వోటమి వలన తొందరగా వచ్చింది అంతే అని ఆయన అన్నారు.

శ్రీ మిన్నల సూర్యనారాయణ ఎం. పి., మాట్లాడుతూ, రాష్ట్రపతి ఎన్నికలో అంతరాత్మ ప్రకారం వోటు చేయటం అని ప్రధాన మంత్రి తెచ్చిపెట్టిన సిద్ధాంతాన్ని విమర్శించారు.

రాత్రంతా ప్రజలు, కాంగ్రెసువారు ఇప్పుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి అంటేభయంతో ఉంటున్నారని, వక్రాభిప్రాయం కూడా కోల్పోతున్నారనీ అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి నియంతగా తయారవుతున్నారని తాము చాలకాలం క్రిందటే సూచించినట్లు శ్రీమతి అమ్మన్నర జాలన్నారు.

ప్రారంభంలో కాంగ్రెసు తరపున శ్రీ ఎల్లాజీరావు స్వాగతం చెప్పారు.

శ్రీ ఎం. ఎస్. శాస్త్రి సందర్భ సమర్పణ చేశారు.

---:o:---

సైకిళ్ళ మీద జిల్లాయాత్ర

విజయవాడ, జనవరి 18 : విశాఖజిల్లా చోడవ్మ అగ్రహారానికి చెందిన గుడివాడ అప్పలనాయుడు అనే ఎన్.ఎస్.ఎల్.సి. విద్యార్థి సైకిలుమీద విశాఖ, తుని, విజయవాడ, హైదరాబాదు, నాగార్జునసాగర్, నెల్లూరు మీదుగా తిరుపతి వెళ్లి ఏడుకొండలవాడిని దర్శించుకుని తిరిగి గుంటూరు, విజయవాడ, మీదుగా స్వస్థలానికి ప్రయాణం చేశాడు. ఇతడు గత నెల 30న బయలుదేరి ఈ నెల 16న విజయవాడ చేరుకున్నాడు. రోజుకు 50 మైళ్లు ప్రయాణం చేస్తున్నాడు.

ఖమ్మం జిల్లా కాంగ్రెసువాదుల సభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18: ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలమైన ఖమ్మం లోని పర్చక సంఘ భవనంలో సమావేశమై తమ సంస్థ వ్యాప్తిని గురించి చర్చించారు.

శాసనసభ్యుడు, రాష్ట్రకాంగ్రెస్‌తాత్కాలిక సంఘ సభ్యుడయిన శ్రీ గోగినేని సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో కాంగ్రెసులో చీలికను గురించి ప్రస్తావిస్తూ, ప్రధానమంత్రి కమ్యూనిస్టులతోను, కుల తత్వవాదులతోను కలసి పని చేస్తున్న విధానాన్ని విమర్శించారు.

ఉత్తరప్రదేశ్, మైసూరు, గుజరాత్ రాష్ట్రాలలోని కాంగ్రెస్ మంత్రివర్గాలను పడగొట్టడానికి ప్రధాని చేస్తున్న యత్నాలను ఆయన ఖండించారు. ప్రజాస్వామ్యానికి యిది పరీక్షా సమయమన్నారు.

శ్రీ ఖాదర్ అలీ కూడా మాట్లాడారు.

శ్రీ గోగినేని సత్యనారాయణరావు, పత్రికా ముఖ ప్రకటన విడుదల చేస్తూ, ధన్యం రేపిన ఖమ్మం జిల్లాకు మినహాయింపునిస్తామని రెవిన్యూ మంత్రి చెప్పగా, అధికారులు నోటీసులు జారీ చేయడం విరమితమని పేర్కొన్నారు. జిల్లా అంతకు రేపిన మినహాయింపునూ, శిస్తు మినహాయింపు సౌకర్యం కలుగజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేయాలని ఆయన కోరారు.

అగ్ని ప్రమాదంలో 5 గురు పిలల దుర్మరణం

మద్రాసులో సంఘటన

మద్రాసు, జనవరి 18: నిన్న ఉదయం ఇక్కడ వ్యాలాపూర్ ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఐదుగురు పిల్లలు దుర్మరణం పాలయ్యారు.

ఈ ప్రమాదానికి గురి అయిన వారిలో ఇద్దరు మొగ పిల్లలూ, ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు.

ఈ పిల్లలంతా ముగ్గురు ఇంటి యజమాని కుటుంబానికి చెందిన పిల్లలు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇక్కడకు వచ్చారు. బంధువుల పిల్లలు వచ్చి ఆడుకుంటూ వారంతా ఏదో ఇంటిలోనికి వచ్చారు.

రాజస్థానులో భూకంపం

మొత్తం 324 మంది మృతి

జైపూర్, జనవరి 18: రాజస్థాన్‌లో గత మూడు వారాలలో వచ్చిన జ్వరం వల్ల మొత్తం 324 మంది చనిపోయారని అధికారులు సర్కారుద్వారా తెలియచ్చేశారు.

ఉదయపూర్‌జిల్లాలో 308 మంది మరణించారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వార్తల ప్రకారం, వాటిలో 35 చోట ఉదయపూర్ జిల్లాకు సంబంధించినవి ఆ వార్తలు వివరించాయి.

ఎస్టేట్లు, ఈనాముల చట్టం సవరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18: ఎస్టేట్లు ఈనాముల రద్దు చట్టంలో కొన్ని సవరణలు చేయడంకోసం ఫిబ్రవరి 3 వ తేదీన శాసన సభ్యుల సమావేశం ఒకటి ఏర్పాటు చేశామని రెవిన్యూమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మీడియాకు చెప్పారు.

హుజూర్‌నగర్‌లో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ, ఈ చట్టం లోని కొన్ని నిబంధనలవల్ల అనేకమంది ఇబ్బందులను రైతులు ఎదుర్కొన్నారని తెలిసిన్నదని ఆయన అన్నారు.

విశాఖ-బొంబాయి పరాపరి రైలు జంక్షన్

అవసరమైతే కలదని రైల్వే అధికారుల గుర్తింపు

విజయవాడ, జనవరి 18:

విశాఖపట్నం — బొంబాయి పరాపరి రైలు అవసరమని రైల్వే అధికారులు గుర్తించారని, ఆ విషయం త్వరలో జరుగుతుందని దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఎస్. ఎస్. స్వామినాథన్ నిన్నిక్కడ ప్రకటించారు.

ఈ విషయం మీద మొదట ప్రస్తావనకు వచ్చినప్పుడు ట్రాఫిక్ పరిస్థితి పరిశీలిస్తే, విశాఖపట్నం నుంచి బొంబాయికి పరాపరి ట్రాఫిక్ చాలా తక్కువగా కనిపించిందని, కాని ప్రయాణికులు కాకినాడ చాలామంది ప్రయాణీకులు హైదరాబాదు కర్నూలు, బనగానపల్లి ఇక్కడ నుంచి బొంబాయికి రెండ్లోపోటులున్నారని తరువాత తమకు తెలిసిందనీ అది నిజమే అని తాము గుర్తించామనీ ఆయన లేఖా సందర్భంలో పేర్కొనేశారు.

కృష్ణా జిల్లా రైల్వే వాడకం దారుల సంఘ వారు నిన్న సాయంత్రం ఇక్కడ ఆయన గౌరవార్థం టీపార్టీ ఏర్పాటు చేసినప్పుడు మాట్లాడుతూ, ఆ సందర్భంలోజరిగిన సభకు విజయవాడ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు. జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ సుంకర కనకరావు స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ యు. వెంకటేశ్వరరావు మెమొరాండం సమర్పించారు. వాడకం దారుల తరపున శ్రీ చింత సర్వారావు, రైల్వేవాడకందార్ల జోనల్ సలహా సంఘం తరపున శ్రీ అలీఖాన్ ప్రసంగించారు. జోనల్ సలహా సంఘం తరపున శ్రీ లక్ష్మీనారాయణ రథి (పూనా) వాడకందారుల తరపున శ్రీ గుడివాడ పుల్లారావు (గుంటూరు) వందన సమర్పణ చేశారు. ప్రారంభంలో శ్రీ సకారావు జోనల్ సంఘ సభ్యులకు పరిచయం చేసి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. సలహా సంఘసభ్యులు శ్రీ తెల్లాకుల జాలయ్య (గుంటూరు) శ్రీ కనకరావు (జోనల్ సంఘ సభ్యులు)కు పుష్పగుచ్ఛాలు సమర్పించారు.

స్వామినాథన్ ప్రసంగం

శ్రీ స్వామినాథన్ ప్రసంగిస్తూ, దక్షిణ మధ్యరైల్వే మండలం అంతటిలోను విజయవాడలో అలారం గొలుసు లాగటం చాలా ఎక్కువగా ఉందని, దానివల్ల రైళ్లరాకపోకలు అసంతృప్తిగా ఉంటున్నాయని యీ దురాచారాన్ని అణచటానికి వాడకందార్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేయటంలో కూడా యీ ప్రాంతంలోనే ఎక్కువగా ఉందనీ, కాని దాన్ని నివారించటానికి ఒక పెద్ద ఉద్యమం నిర్వహించటం, ఆ ఉద్యమంలో విద్యార్థులు నిర్వహించిన ప్రశంసనీయమైన పాత్రలను చాలా పరకు గమనించామన్నారు.

ఇటువంటి పరిస్థితులన్నీ పరిశీలించి రైళ్లు, రోడ్డు ప్రయాణాలు ఎక్కువ సౌకర్యంగా ఉండేవారుకు విశ్వవిద్యాలయ అధ్యాపకులతో సమాలోచనలు చేసి పరిశీలన బృందం ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

విజయవాడ— గుంటూరు, విజయవాడ—తెనాలి, విజయవాడ—గుడివాడ, విజయవాడ—ఏలూరు, విజయవాడ—ఖమ్మం రైళ్లలో చాలా రద్దీగా ఉంటుందని, అందువల్ల యీ స్టేషను మధ్య షటిల్ సర్వీసు ఏర్పాటు చేయాలని మెమొరాండంలో వెలిబుచ్చిన కోర్కెను ప్రస్తావించి, విజయవాడ స్టేషన్‌ను కలిపే రైల్వే లైన్లలో చాలా భాగం సింగిల్ లైన్లుగానే ఉన్నాయి. అవి ముఖ్యంగా విజయవాడ—తెనాలి, విజయవాడ—నిడదవోలు, వంటి లైన్లు జంట మార్గాలుగా మారితే తప్ప ఎక్కువ తరచుగా రైళ్లు నడపటానికి సాధ్యం కాదని, జంట మార్గాలు వేసేని వచ్చేరోజుల్లో మూర్తి రాగలదని, అప్పుడు షటిల్ సర్వీసు వంటివి ఏర్పాటు చేసుకోవచ్చునని వివరించారు. తక్కువగా కొన్ని పాసింజరు రైళ్లకు, గూడ్సు రైళ్లకు డీజల్ ఇంజన్లు వేసి రైళ్లు త్వరగా నడిచే ఏర్పాట్లు చేయగలమని ఆయన హామీ యిచ్చారు.

---:o:---

గ్రామీణ ప్రాంతాలలో వ్యాధుల నిర్మూలన

వైద్యులకు కేంద్ర మంత్రి కె. కె. షా విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 18 : దేశంలో గ్రామ ప్రాంతాలలో వ్యాధుల నిర్మూలనకు కృషి చేయవలసిందిగా, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. కె. షా నిన్న వైద్యులకు విజ్ఞప్తి చేశారు.

భారత వైద్యుల సంఘం (అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా) రజతోత్సవాలను ప్రారంభిస్తూ ప్రసంగించిన సందర్భంలో శ్రీ షా పై విధంగా పిలుపునిచ్చారు. దేశం అంతటి నుంచి సుమారు 600 మంది వైద్యులు మూడు రోజులు జరిగే ఉత్సవాలకు హాజరవుతున్నారు.

ఈ సభలో పలువురు వైద్యులు పత్రాలను చదువుతారు.

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్య సేవలు అందజేసేందుకు వైద్యులు ఇష్టపడడం లేదనీ, నిజానికి వారికి అందుకు తగిన శిక్షణ కూడా లేదనీ శ్రీ షా అన్నారు ఈ పరిస్థితిని తొలగించేందుకు ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలను పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

చాలిహా వారసుని నిర్ణయం సమస్య

ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని ఢిల్లీలో ఉన్నతస్థాయి సమావేశం అభిప్రాయం

న్యూఢిల్లీ, జనవరి 18: ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా వారసుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యేట్లు చూడవలసిన అవసరం కాంగ్రెసు నాయకులు శాసనకర్తల బృందానికి వచ్చింది.

ఇదివరకు నేడు జరగాల్సిన శ్రీ చాలిహా రాజీనామాకి వచ్చే పక్షంలో ఈ కృషి జరుగుతుంది.

ఈ ఆరోగ్య పరిస్థితి (స్థిరత్వ) పరిణామం చూసేటంతకు అసాధారణంగా శ్రీ చాలిహా, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని, కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్‌ను అర్థించిన విధంగా ఏర్పడ్డ పైన పరిస్థితిని గూరి నిన్న ఇక్కడ జరిగిన ఉన్నత స్థాయి చర్చలలో స్పష్టంగా ఈ దోరణి వ్యక్తమైంది.

పార్లమెంటు సభ్యులు, అసోం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు అయిన శ్రీ రిపున్ భుయాన్ ప్రధానమంత్రి శ్రీమతి గాంధీతో నిన్న 20 నిమిషాలసేపు సమావేశమై చర్చించారు. ఆయన శ్రీ జగ్జీవన్‌రామ్‌ను కూడా కలుసుకున్నారు.

అసోం ప్రముఖ నాయకులు శ్రీ దేవ్ కాంత్ బారువా, ఎ. పి. సి. సి. ఉపాధ్యక్షుడు శ్రీ సరత్‌సింగ్ కాలిటా అంతకు ముందు సమీప్యగా ప్రధానమంత్రితో చర్చలు జరిపారు.

శ్రీ జగ్జీవన్‌రామ్, శ్రీ చాలిహా అభ్యర్థనను నేడు ఇక్కడ సమావేశమైన కొత్త కాంగ్రెసు కార్యవర్గం ముందు ఉంచుతారు. శ్రీ జగ్జీవన్‌రామ్ కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డును నామినేట్ చేసిన అనంతరం శ్రీ చాలిహా వారసుని నిర్ణయం వ్యవహారం లేదా పరిష్కారించే ప్రధాన సమస్య అవుతుంది.

తమ రాజీనామా విషయంలో శ్రీ చాలిహా పట్టుబట్టినట్లయితే ఆయన వారసుడుగా శాసనసభ కాంగ్రెసు ఉప నాయకుడు శ్రీ మహేంద్రమోహన్ చౌదరిని గాని, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ భగవతిని గాని నిర్ణయించవలసి ఉంటుంది.

రాజీనామా చేయనిద్దామనీ, కొంతకాలంపాటు ముఖ్యమంత్రి విధులను ఒక సీనియర్ మంత్రికి అప్పగించవలసిందనీ శ్రీ చాలిహాకు సూచించేందుకు ముందు కృషి చేయవలసి అ కృషి విఫలమైనట్లయితే, అసోంలో అశాంతిలో పరిస్థితిని కాపాడేందుకు ఆయన వారసుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగేట్లు చూడవలసి కేంద్ర నాయకులు, రాష్ట్ర కాంగ్రెసు నాయకులు గట్టిగా భావిస్తున్నారు. శ్రీ చాలిహా గత 12 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు.

శ్రీ మహేంద్ర మోహన్ చౌదరీ కేంద్ర నాయకులతో చర్చలు జరపడానికి వచ్చే పక్షం ఇక్కడకు వచ్చినప్పుడు పరిస్థితి బయటికి వస్తుంది. ఆయన జనవరి 20 వ తేదీ ఇక్కడకు రావచ్చు. ఆయన్నాయకులు శ్రీమతి గాంధీతో చర్చలు జరుపుతారు.

ఈరోజు శ్రీ భగవతి, శ్రీ చాలిహా, ఇతర అసోం కాంగ్రెసు నాయకులు, సంప్రదింపులు జరపడానికి పోటీపడి పడు రాష్ట్ర రాజధానికి బయలుదేరి వెళుతున్నారు.

---:o:---

కాడిజోడెద్దులగురు

జనవరి 23న ఎన్నికల సంఘం ముందు కాంగ్రెసు హాజరు

న్యూఢిల్లీ, జనవరి 18 : ఇంత వరకు ఎన్నికలలో లబ్ధిపొందిన కాంగ్రెసు పార్టీ చిహ్నం కాడిజోడెద్దుల ఇప్పుడు ఏ పార్టీకి చెందాలనే వివాదం నిర్ణయం నిమిత్తం జనవరి 23వ తేదీన ఎన్నికల సంఘం ఎదుట తమ పార్టీ హాజరు కాగలదని కాంగ్రెసుప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి. మిశ్రా నిన్న తెలియచేశారు.

కాడిజోడెద్దుల చిహ్నం విషయంలో ఏ విధమైన దుర్వ్యవస్థగానీ జరిపే అధికారం ఎన్నికల సంఘానికి లేదని తమ వారం ఆరంభంలో కాంగ్రెసు తన అభిప్రాయం వెలిబుచ్చటం జరిగింది.

ఎన్నికల సంఘం ఏమి తాఖీదు(మెమో) గురించి తమ పార్టీ ఏ విధంగా వ్యవహరించదీ వివరిస్తూ "ఇరు పార్టీకి ఏ చిహ్నం కేటాయించాలో నిర్ణయించటం ఎన్నికల కమీషనర్‌కు గల అధికారాన్ని మేము ప్రశ్నించడం లేదు" అని శ్రీ మిశ్రా అన్నారు.

"అయితే కాంగ్రెసు సంస్థకు ఇదివరకే కేటాయించబడిన చిహ్నం గురించి నిర్ణయించటానికి ఎన్నికల కమీషనర్ అధికారాన్ని మేము సవాలు చేస్తున్నాము" అని శ్రీ మిశ్రా అన్నారు.

---:o:---

తేళనక్కురు సర్పంచ్

మచిలీపట్నం, జనవరి 18 : పెనమిడి మండల పంచాయితీ సమితి కేటగిరీ పంచాయితీ సర్పంచ్‌గా శ్రీ పరిమళ్ల సూర్యరాజు అనే అభ్యర్థి ఎన్నికయినట్లు. శ్రీ కిమిడి సత్యం ప్రతిపాదించగా శ్రీ మాకా పెద్దన్నరావు బలపరచారు. (స్వ. వి)

ప్రభుత్వ విధానాలపై ఖాదీల్కర్, గోవిందమీనన్‌ల ప్రకటనలు

ఆక్షేపణ తెలుపుతూ ప్రధాన మంత్రికి ఆరుగురు స్వతంత్రపార్టీ ఎం. పి.ల లేఖలు

న్యూఢిల్లీ, జనవరి 18: సాధారణ బీమా పథకం బ్యాంకుల జాతీయీకరణ విషయాలపై ప్రభుత్వ విధానాలను గూర్చి కేంద్ర మంత్రులు శ్రీయుతులు పి. గోవిందమీనన్, ఆర్. కె. ఖాదీల్కర్ ఇటీవల చేసిన కొన్ని ప్రకటనలపై ఆక్షేపణతెలుపుతూ లోక్‌సభలోని ఆరుగురు స్వతంత్ర పార్టీ సభ్యులు ప్రధానమంత్రికి విడివిడిగా రెండు లేఖలు వ్రాశారు.

'సాధారణ బీమా పథకం బీమాయేతర పథకాలలో ఆర్డినెన్సు ద్వారా గానీ, పార్లమెంటులో శాసనం తీసుకురావడం ద్వారాగాని జాతీయం చేయడం జరుగుతుందనే పట్టణాలలో ఆందోళనపై గందరగోళం ఏర్పడినదనీ ఈ సమస్యకూడా పార్లమెంటులో చర్చ జరపకుండా జాతీయం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమనీ శ్రీ గోవింద మీనన్ కొచ్చిన్‌లో చేసిన ప్రకటనలు సరళీకరణ విధానానికి సంబంధించిన విషయాలని ఈ ఎం.పి.లు పేర్కొన్నారు. ఈ విషయాలపై ప్రభుత్వం ఇంకా సంప్రదింపులు జరుపుతున్నట్లు కనిపిస్తున్నదనీ, అందువల్ల పార్లమెంటు సమావేశం ఇక కొన్ని వారాలో ప్రారంభమవుతుందనగా న్యాయ శాఖ మంత్రియులాంటి ప్రకటనలు చేయడం విడ్డూరంగా కనిపిస్తోందనీ వారు తెల్పారు.

ప్రైవేట్‌రంగం లోని చిన్న బ్యాంకులను జాతీయం చేయనున్నట్లు శ్రీ ఖాదీల్కర్ కొంతకాలం క్రితం కలకత్తాలో అన్నట్లు స్వతంత్రపార్టీ ఎం. పి. లు పేర్కొన్నారు. ఈ ప్రకటన ప్రభుత్వ విధానాన్ని ప్రతిబింబిస్తున్నదో, తాము చేసిన ప్రకటనలకంటే అనుగుణమైనదో ఆ విధంగా ఖాదీల్కర్ ఎంతవరకు అర్థమవ్వనీ చేయకుండా ఉన్నదని వారు అన్నారు. "14 బ్యాంకుల జాతీయీకరణ వ్యవహారం న్యాయసమ్మతం విచారణలో ఉన్నది. జాతీయీకరణ ప్రభావాన్ని అవగతం చేసుకోవడానికి దేశం ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నది. శ్రీ ఖాదీల్కర్ చాలా చిత్రంగా వ్యవహరించారు" అని వారు వివరించారు.

దేశంలో ఇప్పటికే సంక్లిష్టతగా ఉన్న ఆర్థిక పరిస్థితులలో ఇలాంటి ప్రకటనలు పరిణత లేనివిధాన్నే సృష్టించడం అధ్యక్షుని స్వతంత్రపార్టీ ఎం. పి.లు పేర్కొన్నారు శ్రీయుతులు ఎస్. కె. తపురయ్య, డి. ఎస్. పటోడియా కె. పి. సింగ్‌దేవ్, ఎస్. కె. పోట్టి, ప్రొఫెసర్ కె. అమిన్, శ్రీ సి. ముత్తుస్వామి ఈ లేఖలపై సంతకాలు చేశారు. గ్రామ పంచాయితీల సంఖ్య 62కు పెరిగింది

గుంటూరు జిల్లాలో సంజీవరెడ్డి పర్యటన

కార్యక్రమంలో మార్పు

పట్టాభి కొటయ్య ప్రకటన

చీరాల, జనవరి 18 : శాసనసభ్యుడు, ఆంధ్ర కాంగ్రెస్ తాత్కాలిక సంఘం సభ్యుడు శ్రీ ప్రకాశ కోటయ్య ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు : జనవరి 20 వ తేదీన గుంటూరు గాంధీపార్కులో మేము బహిరంగ సభను ఏర్పాటు చేయదలచాము. ఈ సభలో శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ పి. వెంకటసుబ్బయ్య పాల్గొనవలసి వున్నది. ఇలా ప్రకటించి కొత్త కాంగ్రెసుకు చెందిన కొంతమంది జాతీయగల వ్యక్తులు ఆ పార్టీకు 20వ తేదీన విస్తృతంగా బుక్ చేసుకున్నారు. ఇది చాలా దురదృష్టకరం. అందువలన ఈ పరిస్థితులలో శ్రీ సంజీవరెడ్డి గారి గుంటూరుజిల్లా పర్యటన కార్యక్రమాన్ని రద్దుచేయడం అనివార్యమని వచ్చింది.

జనవరి 20 పొన్నూరు, రేపల్లె, కార్యక్రమాలు, బాపట్ల, చీరాల, జనవరి 21 - రెండు చీరాల, పిడుగురాళ్ళ, నర్సరావుపేట, చిలకలూరిపేట,. జనవరి 22 - మంగళగిరి, తెల్లప్పూడి, మాతక్కి, రాజమండ్రి పాలెం, నందిగామ గుంటూరు, జనవరి 23— పర్చూరు, అద్దంకి, బంగోలు.

బంగోలునుంచి నెల్లూరు వెడతారు.

అమలాపురం సమితిలో కొత్తగా మూడు పంచాయితీలు

అమలాపురం, జనవరి 18 : అమలాపురం పంచాయితీ సమితిలో కొత్తగా మరి మూడు గ్రామ పంచాయితీలు ఏర్పడినవి.

ఎ. వేమవరం గ్రామ పంచాయితీని విడదీసి ఏ. వేమవరం, వేమవరప్పాడు పంచాయితీలుగాను, గంగలకుర్రు గ్రామ పంచాయితీని విడదీసి గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం పంచాయితీలుగాను, గోపవరం గ్రామపంచాయితీ విడదీసి గోపవరం, నరసల్లి పంచాయితీలుగాను ఏర్పాటు చేస్తూ తూర్పు గోదావరి జిల్లాకలెక్టరు ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వులు 1970 జనవరి ఒకటి నుండి అమలులోకి వస్తవని.

కొత్తగా ఏర్పడిన ఈమూడు పంచాయితీలతో అమలాపురం పంచాయితీ సమితిలో గ్రామ పంచాయితీల సంఖ్య 62కు పెరిగింది

పురుషుల్లారా!
కేవలం 5 పైసలతోనే
మీ కుటుంబాన్ని
పరిమితం
చేసుకునే శక్తిని
పొందండి.



ప్రస్తుతం
దేశమంతటా
లభిస్తున్నది
15 పైసలకు 3
ప్రభుత్వ సబ్సిడీ ద్వారా తగ్గింపు ధర

నిరోధ్‌ను వాడండి. ఇది సురక్షితమైన, సురక్షితమైన సంతాన నిరోధక రబ్బరు తొడుగు. ప్రస్తుతం దేశమంతటా మార్కెట్లలో లభిస్తున్నది.
జన్మను నిరోధించండి. పరిమిత కుటుంబంలోని సుఖాన్ని పొందండి.

జన్మను నిరోధించే శక్తి మీ చేతుల్లో వుంది
కుటుంబనియంత్రణకు

నిరోధ్
ను వాడండి

ఇది సంతాన నిరోధినికి
మేలురకపు రబ్బరు తొడుగు.
కిరాణా కొట్లు, గ్రోసరీలు, కెమిస్టులు, మందుల షాపులు, జెనరల్ మర్చెంట్లు, సిగరెట్టు కొట్లు మొదలగు వానితో అమ్ముతున్నారు.

69/456

భారత్-బర్మా వాణిజ్య విస్తరణకు చర్చలు

త్వరలో రంగూన్‌కు భారత ప్రతినిధివర్గం

నెవిన్‌తో భగత్ సమావేశ ఫలితం

న్యూఢిల్లీ, జనవరి 18: భారత— బర్మా వాణిజ్యాన్ని విస్తరించ జేసి, పరస్పర మైత్రి ధ్యాన్ని ప్రవేశపెట్టే నిమిత్తం సవివరమైన చర్చలు జరిపేందుకు భారత ప్రతినిధి వర్గం త్వరలోనే రంగూన్ వెడుతుంది.

ఉభయదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను గూర్చి బర్మా విప్లవ మండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్, భారత ప్రభుత్వ విదేశీ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న జరిపిన చర్చల సందర్భంగా శ్రీ భగత్ ఈ ప్రతిపాదన చేయగా జనరల్ నెవిన్ అంగీకరించినట్లు తెలిసింది.

భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థ తన శాఖా కార్యాలయాన్ని ఒకటి రంగూన్‌లో ఏర్పాటు చేసుకునే విషయమై శ్రీ భగత్ చేసిన సూచనపట్ల కూడా జనరల్ నెవిన్ సానుభూతి వెల్లడించినట్లు తెలిసింది.

1968, 1969 సంవత్సరాలలో ఉభయ దేశాల మధ్య వాణిజ్యం విస్తరించినందుకు జనరల్ నెవిన్ సంతృప్తి వ్యక్తం చేసినట్లు కూడా తెలియచ్చింది.

---:o:---

శ్రీ గురుమూర్తి పర్యటన కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18: రాష్ట్ర పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బి. వి. గురుమూర్తి జనవరి 18 నుంచి 21 వరకు ఆంధ్ర ప్రాంతంలోని కిన్ని జిల్లాలలో అధికార పర్యటన జరుపుతారు.

శ్రీ గురుమూర్తి 18 వ తేదీ ఉదయం విమానంలో హైదరాబాదునుంచి మద్రాసు వస్తారు. అక్కడనుంచి నెల్లూరు వచ్చి, అక్కడ

క్రీడాంగణం :

టి. జె. మత్తయ్‌కి తిరిగి "భారతశ్రీ"

300 మీటర్ల పరుగు పందెంలో ఆంధ్ర బాలుడు నంరేష్‌కి కొత్త రికార్డు

కటక్, జనవరి 18 : సర్వీసెస్‌కు చెందిన టి. జె. మత్తయ్ తిరిగి "భారతశ్రీ"గా ఎన్నికయ్యారు.

భారతశ్రీ పోటీలు నిన్న ఇక్కడ జరిగాయి. మత్తయ్ ఆ బిరుదాన్ని గెలుచుకోవడం ఇది అయిదవసారి.

పశ్చిమ బెంగాల్‌కు చెందిన శక్తిసామంత ద్వితీయుడుగానూ, మైసూరుకు చెందిన టి. కె. గవాడియా తృతీయుడుగానూ వచ్చారు.

మిడిల్ గ్రూపులో పశ్చిమ బెంగాల్‌కు చెందిన తపన్ ముఖర్జీ ప్రథముడుగానూ, సర్వీసెస్‌కు చెందిన పి. కె. పాల్ ద్వితీయుడుగానూ, పెరియా మహారాష్ట్ర తృతీయుడుగానూ వచ్చారు.

హెవీ గ్రూపులో వి. పి. ధండ్‌సు సర్వీసెస్ విజేతగా ప్రకటించారు. టి. ఎస్. సులకర్ సర్వీసెస్ ద్వితీయుడుగానూ, సత్యపాల్ బెంగాల్ తృతీయుడుగానూ వచ్చారు.

అథెలిటిక్స్ ఫైనల్స్

కటక్‌లో జరుగుతున్న 24వ జాతీయ ఆటల పోటీలో నాల్గవ రోజున నిన్న అథెలిటిక్‌లో జరిగిన తుది పోటీలు పరిశీలిస్తే,

స్త్రీల 100 మీటర్ల హార్డిల్స్‌లో 14.8 సెకన్లతో మంజిత్‌వాలియా పంజాబ్ ప్రథమస్థానంలో వచ్చింది.

20 కిలోమీటర్ల నడక పందెంలో యు. పి. కి చెందిన మహావీర్‌సింగ్ 1 గంట 43 నిముషాల 45.4 సెకన్లలో విజేతగా వచ్చాడు.

పురుషుల లాంగ్‌జంప్ ఫైనల్స్‌లో యు. పి.కి చెందిన లాబ్‌సింగ్ 7.48 మీటర్లదూరం దూకి ప్రథమ స్థానంలో వచ్చాడు.

పురుషుల ట్రిప్లజంప్ ఫైనల్స్‌లో బాలదేవ్‌సింగ్ పంజాబ్ 47.06 మీటర్ల దూరం విసిరి గెలుపొందాడు.

300 మీటర్ల పరుగు పందెంలో ఆంధ్రబాలుని కొత్త రికార్డు

16 సంవత్సరాల బాలుర 300 మీటర్ల పరుగు పందెం ఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పి. నరేష్ 36 సెకన్లతో కొత్త రికార్డ్ ప్రథమంగా వచ్చాడు. ఇదివరకటి రికార్డ్ 37 సెకన్లు.

పురుషుల 200 మీటర్ల ఫైనల్స్‌లో కూడా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బి.ఎస్.బాలన్ 48.0 సెకన్లతో విజేతగా వచ్చాడు. ఈ పోటీలో ఇదివరకటి రికార్డ్ అయిన 45.6 సెకన్లను లోమ్ ఒలింపిక్స్‌లో మిల్కాసింగ్ వెలక్కార్చాడు.

18 సంవత్సరాల బాలుర 200 మీటర్ల ఫైనల్స్‌లో బెంగాల్‌కు చెందిన రంజిత్‌సేట్ 23 సెకన్లతో ప్రథమంగా వచ్చాడు.

స్త్రీల 400 మీటర్ల ఫైనల్స్‌లో మధ్య ప్రదేశ్‌కు చెందిన పి. భవాద్కర్ 59.5 సెకన్లతో ప్రథమ స్థానంలో వచ్చింది.

సీనియర్ బాలుర డిస్కస్ ఫైనల్స్‌లో రాజస్థాన్‌కు చెందిన పోకర్‌నాథ్ 5699 పాయింట్లతో కొత్త రికార్డు ప్రథమంగానూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కె. సూర్యనారాయణరావు 5113 పాయింట్లతో ద్వితీయుడుగానూ వచ్చారు.

పురుషుల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్ ఫైనల్స్‌లో ఢిల్లీకి చెందిన గులాబ్‌సింగ్ 9 నిముషాల 35.6 సెకన్లతో ప్రథమంగా వచ్చాడు.

స్త్రీల షాట్‌పుట్ ఫైనల్స్‌లో పశ్చిమ బెంగాల్‌కు చెందిన సిలాలోకర్ స్వర్ణపతకాన్ని గెలుచుకున్నది. ఆమె 11.22 మీటర్లదూరం విసిరింది.

స్త్రీల 4×100 మీటర్ల రిలే పోటీలు జట్టు 48.0 సెకన్లతో బెంగాల్ చేరుకుని కొత్త రికార్డును నెలకొల్పింది.

కుస్తీ పోటీలు

కుస్తీ పోటీలో (జాతీయ చాంపియన్) సర్వీసు రైల్వేస్ గెలుచుకున్నది. రైల్వేస్ 42.5 పాయింట్లు రాగా హర్యానాకు 26 పాయింట్లు లభించాయి.

కుస్తీ పోటీలో ఆయా వర్గాలలో కొత్త విజేతలు వీరు : 48 కె. జి. రామచంద్ర (రైల్వేస్), 52 కె. జి. సుదేష్‌కుమార్ (ఢిల్లీ) 57 కె. జి. ప్రకాష్‌చందర్ (రైల్వేస్), 62 కె. జి. భగవాన్‌దాస్ (యు. పి) 68 కె. జి. జాగ్‌గూర్‌సింగ్ (హర్యానా), 74 కె. జి—ముక్తేశ్వర్‌సింగ్ (రైల్వేస్) 82 కె. జి—నీరేంద్రసింగ్ (రైల్వేస్), 90 కె. జి—బజ్రంగ్‌సింగ్ (రైల్వేస్) 100 కె. జి—నిర్మల్‌సింగ్ (పంజాబ్) 100 కె. జి. పైగా—గురిజా శంకర్ (రైల్వేస్).

బాక్సింగ్

16వ జాతీయ జట్టింగ్ పోటీలో సర్వీసెస్ 51 పాయింట్లతో ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నది.

రైల్వేస్ 16 పాయింట్లతో ద్వితీయ స్థానంలో వచ్చింది. రైల్వేస్ టోర్నమెంట్‌లో ఎం. ఎస్. పెద్దన్నయ్య (సర్వీసెస్) స్వర్ణంవెండి పతకాలలో వారాలవ్ (సర్వీసెస్), బాంటమ్ వెయిట్‌లో ఎస్. కె. రహీ (పెప్సూ రు) ఫెదర్ వెయిట్‌లో ఎం. వేణు (సర్వీసెస్) లైట్‌వెయిట్ ఖిమ్ బహదూర్ సర్వీసెస్ లైట్‌వెయిట్‌లో భగవాన్‌సింగ్ సర్వీసెస్ వెల్టర్ వెయిట్‌లో కిషన్ సింగ్ సర్వీసెస్, మిడిల్ వెయిట్‌లో హుకుం సింగ్ సర్వీసెస్ లైట్ హెవీ వెయిట్‌లో గోపీందర్ సింగ్ సర్వీసెస్ హెవీ వెయిట్‌లో హవాసింగ్ (సర్వీసెస్) గెలుపొందారు.

20వ జాతీయ కుస్తీ పోటీలో ఉత్తమ కుస్తీదారుగా ఢిల్లీ విద్యార్థి సుదేష్‌కుమార్‌కు ఎన్నిక చేశారు.

జిమ్నాస్టిక్స్‌లో పశ్చిమ బెంగాల్‌కు ఛాంపియన్‌షిప్ లభించింది.

పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రదీప్ భండారీ రింగ్‌లో స్వర్ణ పతకం, ఢిల్లీకి చెందిన రామ్‌సింగ్‌కు పారలల్‌బార్, వాల్టింగ్ హార్ పోటీలలో రెండు స్వర్ణపతకాలు వచ్చాయి.

సైక్లింగ్ పోటీలు

100 కి.మీ. మీటర్ల సైక్లింగ్ పోటీలో గత ఏడాది విజేతలయిన సర్వీసెస్ జట్టు ఈ ఏడాది ద్వితీయ స్థానంలో వచ్చింది.

బీహార్ జట్టు ప్రథమస్థానంలో వచ్చింది. పోటీ చేసిన జట్లలో ఆంధ్రప్రదేశ్ జట్టు కూడా ఉన్నది.

జాతీయ టెన్నిస్ ఫైనల్స్: లాల్, ముఖర్జీల గెలుపు

కలకత్తా, జనవరి 18 : జాతీయ లాన్ టెన్నిస్ పోటీలో డబుల్ ఫైనల్లో జైదీప్ ముఖర్జీ, ప్రేమజిత్‌లాల్‌లు గౌరవ మిశ్రా, బలరాన్ సింగ్‌లపై 9.7, 6.0, 6.3 స్కోరుతో గెలుపొంది తిరిగి ఛాంపియన్‌షిప్‌ను సాధించారు.

స్త్రీల ఫైనల్‌లో రష్యాకు చెందిన అలా ఇవనోవా, సీనా ఖలిల్‌పై 6—2 6—3 స్కోరుతో నోడించింది.

హాకీపోటీలో భారతజట్ల ఓటమి

బొంబాయి, జనవరి 18: ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ హాకీ పోటీలో భారత్ జట్లు రెండూ కూడా నిన్న నోడిపోయాయి.

భారత్ డార్మ్‌బ్రూన్ జట్టు జర్మనీ చేతిలో 0—1 గోల్‌తో నోడిపోయింది. ఫైనల్‌లో పశ్చిమ జర్మనీతో పోటీపడుతుంది.

భారత్ రెట్‌బ్రూన్ జట్టు పశ్చిమ జర్మనీ చేతిలో 0—1 గోల్‌తో నోడిపోయింది. ఫైనల్‌లో పశ్చిమ జర్మనీతో పోటీపడుతుంది.

రైల్వే సిబ్బందిపై పగతీర్చుకునే చర్యలు

ప్రధానికి ఫిర్యాదు

న్యూఢిల్లీ, జనవరి 18 : అఖిలభారత రైల్వే సిబ్బంది సమాఖ్య ప్రతినిధివర్గం నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుని 1968 సెప్టెంబరులో జరిగిన సమ్మెలో పాల్గొన్న రైల్వే సిబ్బంది, తదితర కేంద్ర ప్రభుత్వోద్యోగులపై పగ తీరుకునే చర్యలు కొనసాగుతున్నవని, ఫిర్యాదు చేసింది.

ఈ ప్రతినిధివర్గంలో సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రియగుప్త, సహాయ ప్రధాన కార్యదర్శి శ్రీ బి.సి. రాయ్‌చౌధరి ఉన్నారు.

సర్వీసు వివిధ శాఖలు జరపడం ఆనవాయితీ అని, సమ్మెలో పాల్గొన్న రైల్వేసిబ్బందిని ఇతర కేంద్రప్రభుత్వోద్యోగులపై విధించిన బదిలీ జరిపినట్లయితే రద్దుచేయాలని, వారు ప్రధానిని కోరారు.

వారు కొన్ని సూచనలు చేస్తూ, ప్రధానికి ఒక వినతి పత్రం కూడా సమర్పించారు. రైల్వే సిబ్బంది నిమిత్తం నియమించిన ధలివాల్ సంఘం, దాని పరిశీలనా శాఖ పట్ల రైల్వే సిబ్బంది వైఖరిని కూడా వారు ప్రధానికి తెలియజేశారు.

—:o:—

బర్మా ప్రజలకు రాజకీయ హక్కులు

నెహ్రూకు ఎస్. ఎస్. ఎ. విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 18 : బర్మా ప్రజలకు "రాజకీయ హక్కులు, పౌర స్వాతంత్ర్యం పునరుద్ధరించడానికి" ఆ దేశపు ప్రధాని నె విన్ తీసుకోవలసిన చర్యలు ప్రారంభించవలసినదిగా కోరుతూ బర్మా విద్యార్థి సంఘాల అధ్యక్షుడు జనరల్ నెహ్రూకు ఎస్. ఎస్. ఎ. ఒక లేఖ వ్రాసింది.

రాష్ట్రపతి భవన్‌లో గల స్వీకరణ కార్యాలయంలో ఎస్.ఎస్.ఎ.కి చెందిన ఒక ప్రతినిధి వర్గం ఈ లేఖను నిన్న అందజేసింది. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఈ ప్రతినిధివర్గానికి నాయకుడు.

జనరల్ నెహ్రూను స్వయంగా కలుసుకోవడానికి ఎస్. ఎస్. ఎ. తరపున మొన్న జరిగిన ప్రయత్నం విఫలమైంది. జనరల్ నెహ్రూ రాష్ట్రపతి భవన్‌లో బస చేశారు.

నిన్న అందజేయబడిన లేఖ ప్రతి నొకదానిని ఎస్.ఎస్.ఎ. కార్యాలయం పత్రికలకు విడుదల చేసింది.

న్యూఢిల్లీ, జనవరి 18 : లక్షు పరిశ్రమలకు 10 కోట్ల రూపాయల విలువ కల్గిన దుక్కుమందిపదార్థాలను సమకూర్చనున్నదనికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సరుకులు విశాఖపట్నం నుంచి దిగుమతి చేసుకోగలరని తెలిసింది.

పశ్చిమబెంగాల్ హౌంశాఖలో ముఖ్యమంత్రి జోక్యం

ఉప ముఖ్యమంత్రి జ్యోతిబసు విమర్శ

కలకత్తా, జనవరి 17 : పశ్చిమ బెంగాల్ హోంశాఖ ఒక పోలీసు అధికారిని బదిలీచేస్తూ ఇటీవల జారీచేసిన ఒక ఉత్తర్వును ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ రద్దు చేయడంలో అవలక్షణాన్ని ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు నిందించారు.

హోంశాఖను నిర్వహిస్తున్న శ్రీ జ్యోతిబసు లేఖ సందర్భంలో ముఖ్యమంత్రికి వ్రాసిన ఒక లేఖను పత్రికలకు విడుదలచేశారు.

ముఖ్యమంత్రి తమంతటతాము నిర్ణయించిన చర్యపట్ల సంతృప్తి పడకపోతే, మంత్రిమండలిలోనూ చర్చించాలని తమ లేఖలో శ్రీ బసు ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. ఈ విధంగా చేస్తే "మీకు అనుకూలే సమస్యలు అసలు సమస్యలే కావని వినయం మీకు తెలుస్తుంది అని తమ లేఖలో ఆయన పేర్కొన్నారు..

అంతకు ముందు శ్రీ అజయ్‌ముఖర్జీ శ్రీ జ్యోతిబసుకు వ్రాసిన లేఖలో, తాము గత నెల పూర్వార్థంలో పర్యటనకు వెళ్లినప్పుడు నాగోర్ పోలీసుస్టేషనుపై అధిపత్యం హోంచేసే పై పోలీసు అధికారి తన "వ్యక్తిగతమైన ఇబ్బందులు" తెలియ చేశారనీ, అందుకనే తాము ఆయన బదిలీని ఆరునెలల పాటు నిలుపుదల చేయాలని ఉత్తర్వు చేశామనీ తెలియ చేశారు.

మాల్దా జిల్లాలో పోలీసుశాఖ ప్రారంభించిన 8 క్రిమినల్ కేసుల ఉపసంహరణకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు కార్యకలాపాల నిర్వహణ నిబంధనల రూల్స్ బిజినెస్‌లో 29 (3)వ నిబంధన అనుసరించి రద్దు చేస్తూ శ్రీ అజయ్‌ముఖర్జీ పోలీసు మాజీ మంత్రి తమకు అనుకూలం కాదని కూడా శ్రీ బసు ప్రస్తావించారు.

"ఈ విషయం ముందుగా మీతో చర్చించి ఉంటే పోలీసు సూపరింటెండెంటుకు లేఖ వ్రాయవలసిన అగత్యం ఉండేది కాదని మీకు తెలిసి వుండేది" అని శ్రీ బసు తమ లేఖలో పేర్కొన్నారు.

పై ఎనిమిది కేసులను తొలగించకపోతే పోలీసులు నిర్వహించాలని ఇప్పటికే తాము భావిస్తున్నామనీ అయితే పొరపాటున ఆ కేసుల ఉప సంహరణకు ఉత్తర్వులు జారీ అయ్యాయనీ, ఆ ఎనిమిది కేసుల్లోను నిందితులు బంగ్లా కాంగ్రెసు అధ్యక్షుని కోరిన వ్యక్తులని సమాచారం అందిందనీ శ్రీ బసు పేర్కొన్నారు.

శ్రీ ముఖర్జీ బంగ్లా కాంగ్రెసు అధ్యక్షులు

మార్క్సిస్టు పార్టీకి చెందిన వ్యక్తులు స్త్రీలను అసభ్యమైన పరిచిత్రాలు భావించబడే రెండు కేసులు కూడా మాల్దా కేసులో ఉన్నవనీ, అవి ప్రభుత్వం ఉప సంహరించాలని, ఉత్తర్వు చేసిన 8 కేసులలో చేరలేవనీ శ్రీ జ్యోతిబసు పేర్కొన్నారు. ఈ కేసులు ఉప సంహరించాలని ఉత్తర్వులు జారీ చేయబడలేదనీ, అట్టి ఉత్తర్వులు జారీ చేయటం జరుగదనీ కూడా శ్రీ బసు స్పష్టం చేశారు.

మార్క్సిస్టు పార్టీ పట్ల తమకు పక్షపాతం చూపుతున్నట్టు బంగ్లా కాంగ్రెసు వారు పెద్ద గగ్గోలు లేవదీస్తున్నారనీ నిజానికి అటువంటిదేమీ లేదనీ, 'మీరు లేని దానికి పెద్ద గొడవ జరిగిందనీ శ్రీ బసు తమ లేఖలో ముఖ్యమంత్రికి తెలియ చేశారు.

శ్రీ బసు లేఖకు తమ జవాబును ముఖ్యమంత్రి వచ్చే వారంలోగా పత్రికలకు విడుదల చేయగలరని తెలుస్తున్నది.

ముడిచమురు ధరల తగ్గింపుకై ప్రయత్నం

కృషి

3 విదేశీ కంపెనీలతో చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 18 : భారత్‌లోని విదేశీ నూనె కంపెనీలు ఇతర దేశాల నుంచి ముడి నూనెను దిగుమతి చేసుకుంటున్నది. ఈ ముడి నూనె ధరను న్యాయసమ్మతమైనటువంటి 1.28 డాలర్లకు తగ్గించవలసిందిగా ఒప్పించేందుకు చర్చలు జరుపడానికి విదేశీ నూనె కంపెనీల ప్రతినిధులను కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖమంత్రి డాక్టర్ త్రిగుణసేన్ ఆహ్వానించారు.

ఈ సమావేశానికి బర్మా షెల్, ఎస్సో కంపెనీ ప్రతినిధులు హాజరవుతారు.

దక్షిణ ఆర్కాట్ జిల్లా గ్రామంలో కొట్లాట

ఐదుగురి మృతి : 33 పూరిళ్లు దగ్ధం

మద్రాసు, జనవరి 18: దక్షిణఆర్కాట్ జిల్లాలోని కల్లకురిచి నియోజకవర్గం పరిధిలో గల కుప్పం గ్రామంలో నిన్న పాయింట్ పరిజనులకు, హరిజనేతరులకు మధ్య జరిగిన సంఘర్షణలో ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారని అధికారులు తెలియచేశారు.

సంఘర్షణలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఒక పూరిగుడిసెకు నిప్పు పెట్టగా ఒక స్త్రీ, ఆమె పిల్లలిద్దరు దుర్మరణం పాలయ్యారు.

ఈ సంఘర్షణను పురస్కరించుకుని హరిజనేతరులకు చెందిన 33 పూరిళ్లు తగులబెట్టబడినవని తెలియవచ్చింది. హరిజనులకు హరిజనేతరులకు మధ్య పెచ్చరిల్లిన ఒక చిన్నతగాదాను పురస్కరించుకుని ఈ సంఘర్షణ సంభవించినట్లు తెలిసింది.

ఈ సమాచారం అందగానే ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, అక్కడికి గ్రామానికి వెళ్లవలసిందిగా రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ పి. యు. షణ్ముగంను ఆదేశించారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, తదితర పోలీసు అధికారులు కూడా ఆ గ్రామానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. సంఘర్షణలో తల ఎత్తకుండా చూసేందుకు నాలుగు సాయుధ రిజర్వు పోలీసు దళాలను ఆ గ్రామంలో ఉంచారు. పరిస్థితి ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నట్టు తెలిసింది.

ఈ సంఘర్షణలో ప్రాణాల కోల్పోయిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి రు. 1000 చొప్పున చెల్లించవలసిందిగా శ్రీ కరుణానిధి ఉత్తర్వు చేశారు.

పార్టీల నాయకులు కూడా ఆ గ్రామానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. సంఘర్షణలో అల్లరిమూకల సాయుధ రిజర్వు పోలీసు దళాలను ఆ గ్రామంలో ఉంచారు. పరిస్థితి ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నట్టు తెలిసింది.

ఈ సంఘర్షణలో ప్రాణాల కోల్పోయిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి రు. 1000 చొప్పున చెల్లించవలసిందిగా శ్రీ కరుణానిధి ఉత్తర్వు చేశారు.

సంఘర్షణలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారి పేర్లు ఇవి అని తెలియ చేయలేదు అని తెలుస్తోంది.

చెనేత వారికి విద్యావకాశాలు

మంత్రి భగవంతరావు వివరణ

మంగళగిరి, జనవరి 18 : చేనేత పారిశ్రామికులు తీవ్ర నష్టాలు బాధపడుచున్నారని చేనేత నాయకులు ప్రభుత్వానికి చెప్పుటం జరగలేదని, వారి అభివృద్ధికి కృషి చేయుటకు, చేనేత పరిశ్రమ, పిల్లల పోటీకి సంబంధించిన అభివృద్ధి కొరకు పిల్లలను చదివించి ఇతర వృత్తులలో అవకాశం కలిగించుట శ్రేయస్కరమని మంగళగిరి చేనేత కార్మికులతో జరిగిన బహిరంగ సభలో చేనేత పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు చేనేత నాయకులకు, చేనేత పారిశ్రామికులకు సలహా యిచ్చారు. సభకు గుంటూరు జిల్లా సహకార సంఘాల అధ్యక్షులు శ్రీ విట్టా పెద వెంకటస్వామి అధ్యక్షత వహించారు.

మంగళగిరి చేనేత సహకార సంఘాధ్యక్షుడు శ్రీ దాసర్ల ఉమా మహేశ్వరరావు మంత్రికి స్వాగతమిస్తూ చేనేతకారుల బకాయిలన్నవి ఆదుకుల చేయమని, గత గడ్డకాలంలో పనులు లేక బాధపడుచున్న పారిశ్రామికులు చెల్లించవలసిన కాలపు బకాయి 1968, 69 లది రద్దు చేయమని నూలు మీద సేల్సు టాక్సు రద్దు చేయమని చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించమని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

బాల భారతి గురుకులము తరపున శ్రీ కందుల వీరభద్రరావు విద్యాలయ భవన నిర్మాణమునకు స్థలం, నిర్మాణ ఖర్చులు ప్రభుత్వం చూపించమని చేనేత పారిశ్రామికుల పిల్లలకు హాస్టలు చూపించమని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

ఆంధ్ర చేనేత సహకార సంఘాల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ తిరువీధుల రామకృష్ణ, వీరాల సహకార సంఘాల అధ్యక్షులు శ్రీ టి. కోటేశ్వరయ్య, శ్రీ మువ్వల పుదతా వీరాస్వామి, టి. గోపాల కృష్ణయ్యలు చేనేత పరిశ్రమకు కలుగుచున్న ఇబ్బందులను వివరించుచూ పవర్ లూంలను ప్రవేశపెట్టనందున చేనేత పరిశ్రమ నష్టపడుచుండగా దాని రక్షణకల్పించమని, హరిజనులకు కాలనీ నిర్మాణమునకు ధన సహాయము చేయవలెనని కోరారు.

మంత్రి శ్రీ భగవంతరావు సమాధానములో హరిజనులకు కాలనీ నిర్మాణములకు నాయకులంతా రాష్ట్ర వ్యాప్తంగా సభ జరిగి తమ సలహా యిస్తామని, అప్పటిప్పుడు చేనేత వారికి సహాయ కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని స్వాగత పత్రంలో కోరారు.

మంత్రి లాంకా లాలా చెప్పారు:

'వాడలేపు అభివృద్ధి పిలవే పట్టణాభివృద్ధి ఆధారపడి ఉంది. కోటి రూపాయలు ఖర్చుతో ఈ రేపు అభివృద్ధి ప్రయత్నాలు జరుగుతున్నాయి. తద్వారా పట్టణం సుందరంగా రూపొందుతుంది. ఈ విషయం రేపుల శాఖ మంత్రికి వివరించ గలను అని అన్నారు.

---:o:---

బందరులో మురికి వాడలు

మంత్రి పెరుమాళ్లు నానుభూతి

(స్వకీయ విలేఖరి)

బందరు, జనవరి 18 : "పట్టణములోని మురికి వాడల పరిస్థితి చాలా హీన స్థితిలో ఉన్నాయి. సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించిన గృహ నిర్మాణం మొత్తంలో 10 శాతం మాత్రమే పురపాలక సంఘాలకు ఇవ్వగలం అయితే యిదేమంత చెప్పుకో తగ్గ మొత్తంకాదు. కేంద్రం పట్టిన ప్రాంతాల్లోని మురికివాడల అభివృద్ధి పథకం క్రింద అప్పుగా, ఎబ్బిడి పద్ధతిలో డబ్బు చేస్తున్నది. వీటి ద్వారా అభివృద్ధి చేసుకోవచ్చు. ఈ విషయాల్లో చేతనైన సహాయం చేయగలనని" రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్లు చెప్పారు.

మంత్రికి పురపాలక సంఘం తరపున చైర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు స్వాగత పత్రం సమర్పించారు

బందరు రేవు పట్టణ అభివృద్ధి, మురికి వాడల వారి సహాయ కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని స్వాగత పత్రంలో కోరారు.

మంత్రి లాంకా లాలా చెప్పారు:

'వాడలేపు అభివృద్ధి పిలవే పట్టణాభివృద్ధి ఆధారపడి ఉంది. కోటి రూపాయలు ఖర్చుతో ఈ రేపు అభివృద్ధి ప్రయత్నాలు జరుగుతున్నాయి. తద్వారా పట్టణం సుందరంగా రూపొందుతుంది. ఈ విషయం రేపుల శాఖ మంత్రికి వివరించ గలను అని అన్నారు.

---:o:---

ముమ్మిడివరం సమితిలో ఆరు కొత్త పంచాయితీలు

అమలాపురం, జనవరి 18 : ముమ్మిడివరం పంచాయితీ సమితిలోని జి. వేమవరం, క్రాపచింతలపూడి, బనవల్లి, పతేదీవికొప్పాని పల్లి కాలేలంక గ్రామాలను విడదీయడానికి తూర్పు గోదావరి జిల్లాకలెక్టరు ఉత్తర్వు చేశారు.

జి. వేమవరం, క్రాపచింతలపూడి పేరు, లైరు పేరు, గదిలంక, పల్లంకుర్రిపేరు గ్రామ పంచాయితీలు కొత్తగా ఏర్పాటయినవి. ముమ్మిడివరం సమితిలో పంచాయితీల సంఖ్య 56 నుంచి 62కు పెరిగింది.

(స్వ. వి)

ఆంధ్రప్రదేశ్ కొత్త కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల పేర్లు

గురువారాల్లో ప్రకటన : విజయవాడలో ఈనెల 21నకార్యవర్గసమావేశం ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 18: ఆంధ్రప్రదేశ్ కొత్త కాంగ్రెస్ సంఘ సభ్యుల జాబితా గత నెల 24 వ తేదీ లోపలు ఇస్తామని అధికారులనుట్టి, రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ టి. వి. రామారావు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఎన్నికయిన సభ్యులుగా నియమించారని తెలుస్తోంది.

సంఘంలో ఇద్దరు వ్యక్తులు మాత్రమే వారు. ఒక పూరిగుడిసెకు నిప్పు పెట్టగా ఒక స్త్రీ, ఆమె పిల్లలిద్దరు దుర్మరణం పాలయ్యారు.

ఈ సంఘర్షణను పురస్కరించుకుని హరిజనేతరులకు చెందిన 33 పూరిళ్లు తగులబెట్టబడినవని తెలియవచ్చింది. హరిజనులకు హరిజనేతరులకు మధ్య పెచ్చరిల్లిన ఒక చిన్నతగాదాను పురస్కరించుకుని ఈ సంఘర్షణ సంభవించినట్లు తెలిసింది.

ఈ సమాచారం అందగానే ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, అక్కడికి గ్రామానికి వెళ్లవలసిందిగా రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ పి. యు. షణ్ముగంను ఆదేశించారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, తదితర పోలీసు అధికారులు కూడా ఆ గ్రామానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. సంఘర్షణలో అల్లరిమూకల సాయుధ రిజర్వు పోలీసు దళాలను ఆ గ్రామంలో ఉంచారు. పరిస్థితి ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నట్టు తెలిసింది.

ఈ సంఘర్షణలో ప్రాణాల కోల్పోయిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి రు. 1000 చొప్పున చెల్లించవలసిందిగా శ్రీ కరుణానిధి ఉత్తర్వు చేశారు.

సంఘర్షణలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారి పేర్లు ఇవి అని తెలియ చేయలేదు అని తెలుస్తోంది.

ఎస్. టి. పి. ఎస్. ఎ. రాంరావు, శ్రీ పిడతల సంగమేశ్వరం.

మిగిలిన రాష్ట్రస్థాయి కార్యవర్గాలు, సభ్యుల పేర్లను త్వరలోనే ప్రకటిస్తారు.

విజయవాడ గవర్నర్‌పేటలోని ఆంధ్ర రత్న భవన్‌లో రేపు ఈనెల 21 వ తేదీ ఉదయం 11.30 గంటలకు జరిగే ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి పోటీలు కాకుండానే పై సభ్యులకు, శాశ్వత ఆహ్వానితులకు నిజమైన చేశారు. ఉత్తరాలద్వారా ఆలోచనలు కాలంగా అవ్వనాలు అందని వారు రేపు ప్రకటనలో ఆహ్వానంగా భావించి తప్పక కార్యవర్గ సమావేశానికి హాజరు కావాలని కోరినట్లు గాంధీ భవన్‌నుంచి పి. సి. సి. కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

---:o:---

బాదాఖాన్, వినోబాభావే చర్చలు

వార్ధా, జనవరి 18: ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, ఆచార్య వినోబాభావే నిన్న ఇక్కడ సమావేశమై చర్చలు జరిపారు.

బాద్షాఖాన్ అమరావతి నుంచి నిన్న మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు. వార్ధాలో గాంధీజీ 1933లో జరపిన ఆశ్రమంలోనే బాద్షాఖాన్ నిన్న బసచేశారు.



చిలకలూరిపేటకు మొదటిసారిగా రాక !

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

(ఆసియాలో కెల్ల ప్రఖ్యాతి వహించిన సర్కస్)

చిలకలూరిపేట జస్ట్‌స్టాండు దెదురుగా

22-1-70 రాత్రి గంటలు 7 లకు బ్రహ్మాండమైన ప్రారంభం!

23-1-70 నుండి రోజూ 2 ప్రదర్శనములు

సా. 6 30 మరియు రా. 9-45

(శని, ఆదివారములు మ. 3 గంటలకు మ్యాటినీ)

జనవరి 26 (రిపబ్లిక్ డే)న మ. గం. 3 అత్యుత్తేజక ప్రదర్శనములు

1970 సం॥లో రూపొందించబడిన సరికొత్త ఫీట్సు, కొన్ని ప్రత్యేక ఆకర్షణలు

* ఎనాలో ఒకసారి 22 సింహములు, పులులతో పాటుగా రైలురాజుచే లోపల పనులు
* తిరిగే గ్లోబ్‌పైన ఫ్లడ్ లైట్ల కాంతిలో డ్రైవింగ్ గేలో చేయు పనులు
* ఇండియన్ సర్కస్ చరిత్రలో మొదటిసారిగా ఒక బారిచే 40 అడుగుల దూరము జీప్ జంపు
* క్రింద ఏ విధమైన రక్షణ వలయములేకుండా మృత్యుముఖముగా 40 అడుగుల ఎత్తుపై మాస్టరు గులాం మహమ్మద్ ఒడలు గగుర్పాటుగొనిచే ఉయ్యాలపీట్లు
* ఇండియాలో కాని మరేదేశంలో కూడ ప్రదర్శించబడని పీట్ - పీనుగు పైలర్ స్వారీచేయుట

అంతర్జాతీయ ఖ్యాతివహించిన 300 మంది అర్టిస్టులు, 65 సింహములు, పులులు, 7 ఏనుగులు, 15 గుర్రాలు, 6 ఒంటెలు ఎలుగుబంట్లు, ఆఫ్రికన్ జీబ్రాలు మరియు ఇతర జంతువులుచే మరెన్నో యితర ఫీట్లు.

రేటు : పెద్దలకు : స్పెషల్ రు 3.50. 1వ క్లాసు రు 2-50. 2వ క్లాసు రు 1-50 గ్యాలరీ రు 1-00
3 సం. పైన 10 సం. లోపు పిల్లలకు : స్పెషల్ రు. 2-50, 1వక్లాసు రు. 1-50, 2వక్లాసు రు.1-00, గ్యాలరీ 0-50
చిలకలూరిపేటలో మా ప్రదర్శనములు 10 రోజులు మాత్రమే : ఆఖరి ప్రదర్శనము 9-2-70

SUVARNA